# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 03, మార్చి 2023 16 పేజీలు










2లో...

## యాదాద్రిలో ఘనంగా పూర్ణాహుతి, చక్ర తీర్థ స్నానం ఉత్సవాలు

**-రాత్రి సాంప్రదాయంగా శ్రీ పుష్పయాగం, దేవతోద్వాసన, దోపు ఉత్సవాలు**

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురు వారం పదవరోజు చక్రతీర్థ స్నానం కార్య క్రమాన్ని సాంప్రదాయబద్ధంగా



మాట్లాడు తున్న మంత్రి మల్లా రెడ్డి

## ఓట్లు వేసిన పాపానికి బీజేపీ ప్రభుత్వం ప్రజలను వంచిస్తూనే ఉంది

**-కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి**

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

ఆడబిడ్డలను, యువతను ప్రతిఒక్కరిని మోసం చేసిన ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వం అని.. నమ్మి ఓట్లు వేస్తే మోడీ ప్రభుత్వం ప్రజలను నట్టేట ముంచుతోందని తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి విమర్శించారు.

2లో...





2 లో..

## అస్థిత్వ పరిరక్షణకు.. పోరాడాలి

**గిరిజనుల గుర్తింపు ప్రశ్నార్థకం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం**

**అదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకురాలు బృందాకరత్**

మిర్యాలగూడ క్రైం, మార్చి 2 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలతో వారి గుర్తింపు ప్రశ్నార్థకంగా మారిందని, గిరిజనుల సంస్కృతి అస్థిత్వాన్ని కాపాడేందుకు సంఘటితంగా పోరాడాలని మాజీ ఎంపి, అదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకురాలు బృందాకరత్ అన్నారు. తెలంగాణ గిరిజన 3వ మహాసభల రెండవ రోజు ప్రతినిధుల సమావేశంలో అమె మాట్లాడుతూ గిరిజనుల హక్కులకు భంగం కలిగించేలా లంబాడాలు కొన్ని రాష్ట్రాల్లో ఎస్‌సి, ఎస్‌టి జాబితాలో ఉన్నారని, మరికొన్ని రాష్ట్రాల్లో

2లో...

ప్రజల అవసరాలను గుర్తించి గ్యాస్ ధరలు పెంచుతూ పోతూ కేంద్ర ప్రభుత్వం పేదల ప్రజల నడ్డి విరుస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కొంత కాలంగా దశల వారీగా గ్యాస్ ధరలు పెంచడంతో రాజకీయ పక్షాలు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెంచిన ధరలు తగ్గించాలని ఆందోళనలు చేస్తున్నారు. మహిళలు సైతం స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి ఆందోళనలో పాల్గొంటున్నారు. సామాన్య ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకుంటుంది. గృహ అవసరాలకు సంబంధించిన 14.2 కెజిల సిలిండర్‌పై తాజాగా కేంద్ర ప్రభుత్వం రూ. 50 పెంచగా వాణిజ్య అవసరాలకు ఉపయోగించే 19 కిలోల గ్యాస్ సిలిండర్ ధర రూ. 350.50 పెంచడంతో ప్రజలపై భారం పడింది. అంతే కాకుండా గ్యాస్‌పై సబ్సిడీలు ఎత్తివేయడంతో నగదు బదిలీ కూడా కొంత కాలంగా అందడం లేదని గ్యాస్ వినియోగదారులు అంటున్నారు.

నడిగూడెం, ప్రభాతవార్త

# బండ భారం




2 లో..

**భారంగా పరిణమించిన గ్యాస్ ధరల పెంపు**

**సబ్సిడీల ఎత్తివేతతో అందని నగదు బదిలీ**

**నేడు ఆందోళనలకు పిలుపునిచ్చిన బిఆర్ఎస్**

ధరలు పెంచుతూ పోతుంటే రెక్కాడితే గానీ డొక్కాడని జనం జీవన పరిస్థితులు అధ్వాన్నంగా తయారయ్యాయి. ఒక వైపు నిత్యావసర వస్తువుల ధరలు, మరో వైపు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపు సామాన్య ప్రజలపై మోయలేని భారం మోపుతున్నాయి. వెనుకటి రోజులు ప్రజలకు గుర్తుకు వస్తున్నాయి. గ్యాస్ ధరలు పెంచుతూ పోతుంటే చివరికి కట్టెల పొయ్యే నయమనే పరిస్థితికి వచ్చారు సామాన్య ప్రజానీకం. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరల పెంపు విషయంలో నిర్లక్ష్య ధోరణిని వ్యక్తపరుస్తుందని పలు రాజకీయ పక్షాల నాయకులు, సామాన్య ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఒకప్పుడు తక్కువ సంఖ్యలో ఉన్న గ్యాస్ కనెక్షన్‌లు నేడు లక్షల సంఖ్యకు చేరాయి. ప్రజల అవసరాలకు అనుగుణంగా గ్యాస్ కనెక్షన్‌లను తీసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఉజ్వల గ్యాస్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టి గ్రామీణ ప్రాంత ప్రజలకు గ్యాస్ కనెక్షన్‌లను ఉచితంగా అందజేసింది. దీంతో కనెక్షన్‌ల సంఖ్య పెరిగింది. నేటి కంప్యూటర్ యుగంలో మానవుల జీవనం యంత్రాలుగా మారడంతో సమయానుకూలంగా, పరిస్థితులకనుగుణంగా గ్యాస్ వాడక తప్పడం లేదు. కట్టెల పొయ్యిలు



## సన్న బియ్యం సరఫరా చేయాలి

**- పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

మేళ్ళచెరువు మార్చి 2 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని బియ్యం రేషన్‌కార్డుదారులందరికీ తప్పనిసరిగా సన్నబియ్యం సరఫరా చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలను కోరారు. మండల పరిషత్ సభలో సుమారుగా 3 గంటలపాటు అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులతో, అన్ని శాఖల అధికారులతో ప్రజల సమస్యల గురించి, ప్రజల అవసరాల గురించి వివరంగా తెలుసుకొని చర్చించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ ప్రభుత్వాలు

# బండ భారం

**(మొదటి పేజీ తరువాయి..)**

వాడే రోజులు కావు. కిరోసిన్ స్టవ్‌లు వాడాలంటే రేషన్ షాపుల ద్వారా కిరోసిన్ సరఫరా నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తప్పనిసరిగా గ్యాస్‌ను వాడాల్సి వస్తుంది. అందుకే విరివిగా గ్యాస్ కనెక్షన్‌ల అవసరం పెరుగుతుంది. ప్రజల అవసరాలను గుర్తించి గ్యాస్ ధరలు పెంచుతూ పోతూ కేంద్ర ప్రభుత్వం పేదల ప్రజల నడ్డి విరుస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కొంత కాలంగా దశల వారీగా గ్యాస్ ధరలు పెంచడంతో రాజకీయ పక్షాలు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెంచిన ధరలు తగ్గించాలని ఆందోళనలు చేస్తున్నారు. మహిళలు సైతం స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి ఆందోళనలో పాల్గొంటున్నారు. సామాన్య ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకుంటుంది. గృహ అవసరాలకు సంబంధించిన 14.2 కెజిల సిలిండర్‌పై తాజాగా కేంద్ర ప్రభుత ్వం రూ. 50 పెంచగా వాణిజ్య అవసరాలకు ఉపయోగించే 19 కిలోల గ్యాస్ సిలిండర్ ధర రూ. 350.50 పెంచడంతో ప్రజలపై భారం పడింది. అంతే కాకుండా గ్యాస్‌పై సబ్సిడీలు ఎత్తివేయడంతో నగదు బదిలీ కూడా కొంత కాలంగా అందడం లేదని గ్యాస్ వినియోగదారులు అంటున్నారు. కుటుంబ అవసరాలకు అనుగుణంగా కొందరికి సింగిల్, మరికొందరికి డబుల్ సిలిండర్లు ఉన్నాయి. కుటుంబ అవసరాల ప్రకారం సింగిల్, డబుల్ సిలిండర్లను వినియోగదారులు తీసుకుంటున్నారు. వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు ఒక్కసారిగా రూ. 350లు పెంచడంతో హోటళ్ల నిర్వహణ భారం కానుంది. హోటళ్లలో అన్ని రకాల ఆహార పదార్థాలపై ధరలు పెరిగే అవకాశం లేకపోలేదు. వాణిజ్య సంస్థలను నిర్వహించే వారికి మరింత భారం పడనుంది. ఇప్పటికే హోటళ్లలో తినే ఆహార పదార్థాలకు జీఎస్టీ విధిస్తుండడంతో ప్రజలకు భారమైంది. ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ ధరలు పెంచడంతో తిరిగి ఆహార పదార్థాల ధరలు పెరిగే అవకాశం లేకపోలేదు. మహిళలు సైతం ధరల పెంపుతో బెంబేలెత్తుతున్నారు. 2013-14 సంవత్సరంలో రూ. 400 ఉన్న గ్యాస్ సిలిండర్ ధర ప్రస్తుతం రూ. 1200 వరకు చేరడంతో వినియోగదారులు ఆవేదన చెందుతున్నారు. బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత విపరీతంగా గ్యాస్ ధరలు పెంచి సామాన్య ప్రజలను కోలుకోకుండా చేసిందంటున్నారు. ఈ క్రమంలో అధికార బిఆర్‌ఎస్ ఆందోళనలకు పిలుపునిచ్చింది. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా నేడు రా ష్ట్ర వ్యాప్తంగా పట్టణ, మండల కేంద్రాల్లో నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు చేయాలని బిఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆయా మండల కేంద్రాల్లో గ్యాస్ ధరల పెంపుకు నిరసనగా బిఆర్‌ఎస్ నాయకులు ఆందోళనలు చేపట్టేందుకు సమాయాత్తం అవుతున్నారు. గురువారం పలుచోట్ల నిరసనలు తెలిపారు. మహిళలు సైతం ముందుకు వచ్చి నిరసనల్లో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పెంచిన ధరలను తగ్గించేంత వరకు ఆందోళనలు చేపడతామని పలు రాజకీయ పక్షాల నాయకులు, మహిళలు హెచ్చరిస్తున్నారు.

# గిరిజన సమాజ అస్థిత్వ పరిరక్షణకు పోరాడాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఓబిసి జాబితాలో ఉన్నారన్నారు. గిరిజనులకు గుర్తింపు లేకుండా బిజెపి ప్రభుత్వం చట్టం తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తుందన్నారు. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో నివసించే గిరిజనుల పట్ల తెలంగాణ గిరిజన సంఘం ఎన్నో పోరాటాలు చేస్తుందని, అటవీహక్కు చట్టం అమలు, పోడు భూముల సాధన కొరకు మరిన్ని ఉద్యమాలు చేయాల్సిన అవశ్యకత ఉందన్నారు. అధ్యయనం, పోరాటం, త్యాగాలు, సంఘాల వల్లనే గిరిజనులు అభివృద్ధి చెందేలా సంఘం కృషి చేయాలన్నారు. అదే విధంగా అదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకుడు, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మానాయక్ మాట్లాడుతూ దేశంలోని బిజెపి ప్రభుత్వం జాతీయస్థాయిలో లంబాడాల సంఘాన్ని ఏర్పాటు చేసి హిందుత్వవాదాన్ని బలోపేతం చేసేందుకు జరుగుతున్న కుట్రలను అడ్డుకోవాలన్నారు. మహాసభల అహ్వానకమిటి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగా రెడ్డి మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమానికి తాను ఎమ్మెల్యేగా ఉన్న మూడు పర్యాయాలు ఎంతో కృషి చేశానని, అందులో భాగంగానే దామరచర్ల మం డలంలోని కల్లేపల్లి, నర్సాపురం, గుర్రంబోడు లిఫ్టులను ఏర్పాటు చేసి లక్షల ఎకరాలకు నీరందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. పోడుభూముల హక్కుల కొరకు పాదయాత్ర చేపట్టి అటవీభూములను సాగు చేసుకుంటున్న రైతులపై పోలీసులు అధికారుల ధమననీతిని ఎండగట్టి పేదల పక్షాన నిలిచినట్లు తెలిపారు. కార్యక్రమంలో గిరిజన సంఘం ప్రధానకార్యదర్శి అర్.శ్రీరామునాయక్, ఉపాధ్యక్షులు రవినాయక్, సహాయకార్యదర్శి భూక్యా వీరభద్రం, భీమాసాహెబ్, రవినాయక్, శంకర్, నర్సింహ్మానాయక్, బాలు నాయక్ సిఐటియు జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, వ్యవ సాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నారి అయిలయ్య, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్‌బాబు, వెంకట్, రాములు, సిఐటియు రాష్ట్ర నా యకులు డబ్బీకార్ మల్లేష్, ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శం కర్, కుర్రా సైదానాయక్, వినోద్‌నాయక్, అయూబ్‌ఖాన్, వాడపల్లి రమేష్, మల్లు గౌతమ్‌రెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లు, మంగారెడ్డి, రాంమూర్తి పాల్గొన్నారు.

# ఓట్లు వేసిన పాపానికి బిజెపి ప్రభుత్వం ప్రజలను వంచిస్తూనే ఉంది

**(మొదటి పేజీ తరువాయి..)**

గురువారం యాదగిరిగుట్టలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డితో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. సాబ్ కా వికాస్ సాబ్ కా సత్యనాష్ అంటూ ఎద్దేవాచేవారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాల్లో భాగంగా నరసింహ స్వామి వారి దర్శనము చేసుకున్న కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి గ్యాస్ సిలిండర్ ధరలు పెంపుపైన నిర్వహిస్తున్న ధర్నాలో పాల్గొని గ్యాస్ సిలిండర్‌కు పూజలు నిర్వహించి మోడీ ప్రభుత్వంపైన మంత్రి మల్లారెడ్డి నిప్పులు చెరిగారు. గ్యాస్ సిలిండర్‌పైన సబ్సిడీని పక్కన పెట్టి పేద ప్రజలను మోసం చేస్తున్నారని మందిపడ్డారు. డబ్బుల డీమ్యానిటేష్ చేసి పేద ప్రజల దగ్గర డబ్బులు దోచుకుంటున్నారని ఆరోపించారు. రూ.12వేలకోట్లు మోసం చేసి దోచుకుని వెళ్లిన నీరవ్ మోడీ, విజయ్ మాల్యా ఎవరిని పట్టుకొని రాలే చేతకాని ప్రభుత్వం అని ఆరోపించారు. హమ్ దో హమార్ దో( హామ్ దో అంటే మోడీ, అమిత్ షా, హమార దో అంటే ఆధాని, అంబానీ) దేశ సంపదను దోచుకున్నరంట విమర్శించారు. రాబోయే రోజుల్లో బిఆర్‌ఎస్ పార్టీ వస్తుందని సిలిండర్ ధరలు పాత రేటు తెస్తదని ధీమా వ్యక్తం చేశారు. తొమ్మిదేళ్ల బీజేపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారని, మోడీని నమ్మి ఓటేస్తే నిత్యావసర ధరలను ఇష్టానుసారంగా ధరలు పెంచి ప్రజలను నట్టేట ముంచిండన్నారు. 2014కు మందు గ్యాస్ సిలిండర్ ధర రూ.400 ఉంటే, మోడీ ప్రధాని అయిన తొమ్మిదేళ్లలో రూ.130కు పెంచిండన్నారు. మోడీ పాలనలో పేదోళ్ల బతుకుల మరింత దీనస్థితికి చేరుకున్నాయని, బీజేపీ లీడర్లను ఎక్కడికక్కడ నిలదీయాలని, తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఇంతగా దౌర్జన్యం చేసే ప్రభుత్వాన్ని నా రాజకీయ జీవితంలో ఎప్పుడూ చూడలేదని మంత్రి మల్లారెడ్డి అన్నారు. దేశంలో వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే అన్నారు. దేశంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడగానే పెరిగిన ధరలను వెంటనే తగ్గిస్తుందని బీజేపీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. తమకు పోటీయే లేదని విర్రవీగుతున్న బీజేపీకి కేసీఆర్ రూపంలో సరైనోడు దొరొకిండన్నారు. బీఆర్‌ఎస్ పార్టీయే బీజేపీకి సరైన పోటీ అని, 2024లో కేంద్రంలో బీఆర్‌ఎస్ సర్కార్ ఏర్పడబోతుందని జోస్యం చెప్పారు. తెలంగాణ వలె దేశాన్ని అభివృద్ధి చేసే దమ్మున్న హీరో కేసీఆర్ మాత్రమే అని, బీజేపీ ప్రభుత్వానికి నూకలు చెల్లినయాన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీని అక్కాచెల్లెలు తరిమి తరిమి కొట్టబోతున్నరని మల్లారెడ్డి చెప్పారు. నోట్ల రద్దు పేరుతో బీజేపీ ప్రభుత్వం వందల కోట్ల డబ్బును దోచుకున్నరని, విదేశాలలోని నల్ల డబ్బును రప్పిస్తానని చెప్పిన హామీ ఏమైందని మల్లారెడ్డి ప్రశ్నించారు. దేశంలో ప్రతి ఒక్కరి అకౌంట్‌లో రూ.15లక్షలు వేస్తానని ఎగనామం పెట్టింది నిజం కాదా.? అన్నారు. సబ్ కా వికాస్ అని స్ కా సత్తనాస్ చేసిండని, బీజేపీని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.

# సన్న బియ్యం సరపరా చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రజలకు దొడ్డు బియ్యం సరఫరా చేస్తున్నందున అట్టి బియ ్యంను తినలేకపోతున్నారని తప్పనిసరిగా ప్రజలందరికీ సన ్న బియ్యం సరఫరా చేసే విదంగా కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వా లతో మాట్లాడతానన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, ప్రహరీగోడలు, మల, మూత్రశాలలు నిర్మించేందుకు, మధ్యాహ్న భోజనం నాణ్యత పెరిగేందుకు, మేళ్లచెరువు పిహెచ్‌సిలో డాక్టర్ పోస్ట్ నింపేందుకు, చింతలపాలెంలో గవర్నమెంట్ హాస్పటల్ ఏర్పాటు చేసేందుకు, అంగన్‌వాడీ కేంద్రాల కు, గ్రామపంచాయితీ కార్యాల యాలకు, వైద ్యశాఖ సబ్‌సెంటర్లకు, భవనములు నిర్మాణం చేసేందుకు, పశువైద్యశాలలకు సరిపడా ఉచిత మందు లు అందించేందుకు ఉపాధిహామీ ఉద్యోగులను రెగ్యులర్, పర్మినెంట్ చేసేందుకు, వివిధ రోడ్లను మరమ ్మతులు చేయించేందుకు, లిఫ్ట్‌ల మరమ్మతులన్నీ పూర్తి చేయించేందుకు కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడతానని, పార్లమె ంట్‌లో, శాసనసభలో చరి ్చస్తామని అనా ్నరు. మేళ్లచెరువులో 8 అంగన్‌వాడీ కేంద్రాలకు భవనములు నిర్మించేందు కు రూ.కోటి 4లక్షల ఎంపి నిధులు కేటాయించానని, మండలంలోని వివిధ రోడ్లకు రూ.65లక్షలు ఎంపి నిధులు కేటాయించానని తెలిపారు. కోట్లాది రూపాయల నిధులతో ఉమ్మడి మేళ్లచెరువు మండలాన్ని అనేక విధాలుగా అభి వృద్ధి చేశానని అన్నారు. పదవులు, హోదాలతో సంబంధం లేకుండా తాను జీవించి ఉన ్నంతకాల ం ప్రజలకు సౌక ర్యాలు కల్పించేందుకు ప్రతి నిత్యం కృషి చేస్తానని, అభివృద్ధి కార్యక్రమాల కోసం 29 సంవత్సరాల నుండి తన శక్తి మొత్తం ధారపోశానని అన్నారు. ఈ సభలో ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సే న్, తహసిల్దార్ కొల్లు దామోద ర్‌రావు, వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డి, జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, ఎంఈవో సైదానాయక్, ఏఈరంగరాజు, కృష్ణయ్య, విజయచంద్రిక, ఉషారాణి, శైలజ, వీరయ్య, నారాయణరెడ్డితోపాటు అన్ని శాఖల అధికారులు, అన్నిగ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# యాదాద్రిలో ఘనంగా పూర్ణాహుతి, చక్ర తీర్ధ స్నానం ఉత్సవాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

నిర్వహించారు. శ్రీ స్వామి అమ్మవార్లను ఊరేగింపుగా కొండపైన విష్ణు పుష్కరిలో చక్రతీర్థ స్నానం గావించారు. ప్రధానార్చకులు నల్లన్ తీగల్ లక్ష్మీనరసింహచార్యులు, కాండూరి వెంకటాచార్యులు, ఇతర అర్చక బృందం వేదమంత్రోచ్ఛారణల మధ్య కార్యక్రమం సాగింది. ఈవో గీత, చైర్మన్ నరసింహమూర్తి, డీఈఓ డోర్బల భాస్కర శర్మ, ఏఈఓలు గజ్వేల్ రమేష్‌బాబు, రామ్మోహన్, గట్టు శ్రవణ్‌కుమార్ గుప్త, సురేందర్‌రెడ్డి, వాసం వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, అర్చకులు పాల్గొన్నారు. విష్ణు పుష్కరిణిలోని జలాన్ని ప్రత్యేక వాహనంలో తీసుకెళ్లి కొండ కింద లక్ష్మీ పుష్కరిణజలో కలుపగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తజనులు స్నానమాచరించి పులకించిపోయారు. సాయంకాలం ఆయలంలో శ్రీ పుష్పయాగం, దేవతో ద్వాసన దోపు ఉత్సవాల విశేషాలను ప్రాముఖ్యతను ప్రధాన అర్చకులు వివరించారు.

# గ్రామాల సమాగ్రాభివృద్ధియే ప్రభుత్వం ధ్యేయం

## ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

**నూతనకల్, మార్చి 2, ప్రభాతవార్త:**



అన్ని గ్రామాల ప్రజలకు మౌలిక సౌకర్యాలు కల్పిస్తూ గ్రామాల సమగ్ర అభివృద్ధియే రాష్ట్ర ప్రభుత్వ ద్యేయమని తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని తాళ్లసింగారం, సోమ్లా తండా రోడ్డు మధ్యలో గల పీతరి వాగుపై ఎంఆర్, ఎఫ్‌డి నిధుల నుండి 77 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న స్లాబ్ కల్వర్టు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాలలో ప్రతి వీధి సీసీ రోడ్డు వేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ రజాక్, ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్పిటీసీ కందాల దామోదర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, సర్పంచుల పోరం మండల అద్యక్షులు చూడి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కార్యక్రమాలపై అప్రమత్తంగా వ్యహరించాలి

## కలెక్టర్ సిక్తాపట్నాయక్

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**

ఆరోగ్య కార్యక్రమాల అమలుపై వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టర్ జిల్లాలోని ఆరోగ్య కార్యక్రమాల అమలుతీరును వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ప్రోగ్రాం అధికారులతో కలెక్టరేట్ కార్యాలయంలో మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమం అమలును సమీక్షించి క్యాంపులకు ఆశాలు, మెప్మాలు, సెల్ప్, హెల్ప్, గ్రూప్ సభ్యులు 18 సంవత్సరాల పైబడిన వారందరినీ పరీక్షలకు వచ్చే విధంగా చూడాలన్నారు. జిల్లాలో మాత శిశు సేవలను సమీక్షిస్తూ గర్భిణీలకు మూడు నెలలోపే రిజిస్ట్రేషన్ విధిగా చేయించేలా చూడాలని, సీ సెక్షన్ డెలివరీల ఆడిట్ నిర్వహిస్తూ సాధారణ ప్రసవాలు ఎక్కువగా జరిగేలా చూడాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాలు ఎక్కువగా జరుగాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో సి సెక్షన్లు తగ్గేలా చర్యలు తీసుకోవాలన్నారు. టీబీ నియంత్రణలో భాగంగా ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో టీబీ చికిత్స తీసుకునే వారందరికీ నిశ్చయపోషయన్ ద్వారా చికిత్స పూర్తి అయ్యే వరకు 500 రూపాయల చొప్పున అందించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.బి.సాంబశివరావు, అడీషనల్ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ మదన్మోహన్‌రావు, డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ యాకుబ్‌పాషా, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఉమా, డా.వాణిశ్రీ, డాక్టర్ హిమబిందు, డా.రవికుమార్, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్‌రెడ్డి, స్టాటిస్టికల్ ఆఫీసర్ ప్రసన్నకుమార్, ఆప్తార్మిక అధికారి రవీందర్రెడ్డి, డీపీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస కార్యక్రమం

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 2 ప్రభాతవార్త



పట్టణంలోని గురుకుల మైనార్టీ పాఠశాలలో విజయీభవ ట్రస్ట్ కోదాడ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మానసిక వికాస నిపుణులు చారుగుండ్ల రాజశేఖర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు వైఫల్యం కావడం సహజమని, అది ఓటమికాదని విజయంలో భాగమని భావించాలన్నారు. మొదటి ప్రయత్నం విద్యార్థులకు వైఫల్యం కలిగినా అది వారి విజయానికి తొలి మెట్టు అని సూచించారు. పరీక్షలు అనగానే భయం, ఆందోళన సహజమని దానిని అధిగమిస్తే విజయం మిమ్ములను వరిస్తుందన్నారు. ప్రణాళికాబద్ధంగా చదివితే విజయం సాధించడం సాధ్యమని విద్యార్థులకు స్ఫూర్తినినిపారు. విద్యార్థులు సాంకేతికను పెంచుకొని ఆంగ్లభాష పట్ల పట్టు సాధించి, కమ్యూనికేషన్ పెంచుకోవడం ద్వారా వేగంగా పురోగతి సాధించవచ్చున్నారు. ఆత్మవిశ్వాసం, పరిపూర్ణత సాధనామార్గాలని యోగతోపాటు అనేక అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రెహనాబేగం, మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సార్ సినిమా

హుజూర్‌నగర్ మార్చి 2 ప్రభాతవార్త

సార్ సినిమా విద్యప్రాముఖ్యతను, సమాజంలో ప్రతి ఒక్కరు చదవడం ద్వారా ఏ విధంగా గౌరవం పొందుతారోచక్కగా వివరించిందని విద్యార్థులు అభిప్రాయపడ్డారు. హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీనివాస థియేటర్‌లో వివిధ పాఠశాలల విద్యార్థులు సార్ సినిమాను తిలకించారు. థియేటర్ యాజమాన్యం తక్కువ ధరలో విద్యార్థులకు చూసే సదుపాయం కల్పించడంతో విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. వెలిదండ పాఠశాలకు చెందిన విద్యార్థులుదాతలు ఏర్పాటు చేసిన రవాణా సౌకర్యంతో సార్ సినిమాను ఉత్సాహంగా ఆనందంగా వీక్షించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల విద్యార్థులు మాట్లాడుతూ విద్య నేపథ్యంలో రూపొందించిన సాంఘిక ప్రబోధాత్మక చిత్రంగా తమ మనసులను హత్తుకుందని, సినిమా దర్శక, నిర్మాతలు అభినందనీయులని సమాజంలో ప్రతి ఒక్కరు ఈ సినిమాను చూడాలని ఆకాంక్షించారు.

## అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని తహసిల్దార్‌కు వినతి

నేరేడుచర్లటౌన్ మార్చి 2 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనెం.414లోని అన్యాక్రాంత మవుతున్న ప్రభుత్వ భూమినిపరిరక్షించాలని గురువారం నేరేడుచర్ల తహసిల్దార్ సరితకు సామాజిక కార్యకర్త బెల్లంకొండ శేఖర్ వినతిపత్రాన్ని అందజేశారు. 414 సర్వేనెంబర్‌లో 3.12 కుంటలు మొత్తం విస్తీర్ణం ఉండగా 2.07 కుంటలు అసైన్డ్ చేయగా మిగిలిన 1.05 కుంటలు అనాక్రాంతం అయినందున ఇట్టి భూములు సర్వే చేయించి హద్దు బందులు పాటించి ప్రభుత్వ ప్రజా అవసరాలకు వినియోగించాలని తహసిల్దార్ కార్యాలయం నుండి రామాపురం వెళ్లే బైపాస్ రోడ్డు వెంట నివేశన స్థలానికి అనుకూలంగా ఉండటం వలన ఈ భూమి కుంట లక్షలలో ధర ఉండటంతో స్థానికులు కొందరు అన్యాక్రాంతం చేసుకోవడం జరిగిందని, వెంటనే చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు.

## ఎమ్మెల్సీగా మాణిక్‌రెడ్డిని గెలిపించుకుందాం

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

హైద్రాబాద్ – రంగారెడ్డి – మహబూబ్‌నగర్ జిల్లా శాసనమండలి ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో భాగంగా టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఆత్మకూరు (ఎం) మండలంలోని ఖప్రాయపల్లి, కూరెళ్ల, ఆత్మకూరు, కొరటికల్ ఉన్నత పాఠశాలలో చేయడం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర్ల యాదయ్య మాట్లాడుతూ .. ఉపాధ్యాయుల సమస్యల పట్ల, విద్యార్థుల సమస్యల పట్ల, విద్యారంగ సమస్యల పట్ల ప్రశ్నించే గొంతుక అయినటువంటి పాపన్న మాణిక్‌రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అక్కెనపల్లి వెంకటాచారి, జిల్లా కార్యదర్శులు దొడ్డి స్వామి, మమత, జిల్లా స్టడీ సర్కిల్ కన్వీనర్ ఉప్పలయ్య, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దర్శనం వెంకన్న, జూకంటి కరుణాకర్, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం వంట గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలి

### కట్టెలపొయ్యిపై వంట చేసి నిరసన తెలుపుతున్న నాయకులు



హుజూర్‌నగర్ మార్చి 2 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ విధానాలపై బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఇచ్చిన పిలుపు మేరకు హుజూర్‌నగర్ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి ఆదేశాల మేరకు గురువారం పట్టణ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద సెంటర్‌లో భారీ నిరసన చేపట్టారు. మహిళలు కేంద్ర ప్రభుత్వ విధానాలు నశించాలని, మోడీ డౌన్ డౌన్, గ్యాస్ ధరలు తగ్గించాలంటూ నినాదాలు చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకివచ్చిన తర్వాత నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తుందని మండిపడ్డారు. మహిళలు రోజు వినియోగించే గ్యాస్ ధరను ఒక్కరోజులో రూ.50కి పెంచడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే గ్యాస్ ధరలు తగ్గించాలని లేనిపక్షంలో వచ్చే ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్తుతామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మహిళల కోసం కళ్యాణలక్ష్మి, కెసిఆర్‌కిట్ వంటి పథకాలను మహిళలకు అండగా ఉంటే రూ.400 ఉన్న గ్యాస్ ధరను రూ.1200 చేసిన ఘనత మోడీకి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, కౌన్సిలర్ ఒరుగంటి నాగేశ్వరరావు, గాయత్రి భాస్కర్, గుండా ఫణి కుమారి, రాంగోపాల్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళ నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ రేట్ల పెంపుపై భగ్గుమన్న బిఆర్ఎస్

దామరచర్ల మార్చి 2 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ రేట్లపై ఆగ్రహించిన బిఆర్ఎస్ నాయకులు దామరచర్ల మండలకేంద్రంలో అద్దంకి– నార్కట్‌పల్లి హైవేపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఖాళీ సిలిండర్లతో ప్రదర్శన నిర్వహించి ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. రోడ్డుపైనే కట్టెలపొయ్యి ఏర్పాటు చేసి వంటా వార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఇప్పటికే అనేక పర్యాయాలు వంటగ్యాస్ రేట్లు పెంచడం వలన సామాన్యులకు ఇబ్బందికరంగా మారిందన్నారు. పెంచిన రేట్లను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి స్థానిక తహసిల్దార్, ఎంపిడివో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా నాయకులు కుందూరు వీరకోటిరెడ్డి, సీనియర్ నాయకులువడిగాపాటి కోటిరెడ్డి, జడ్‌పిటిసి ఆంగోతు లలిత హాతీరాం, ఎంపిపి ధీరావత్ నందిని రవితేజ, వెంకటేశ్వర్లు, బాల సత్యనారాయణ, పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి సహాయనిధి

# చెక్కుల పంపిణీ

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలో నాతాళ్ల గూడెం గ్రామానికి చెందినవారు ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రి పాలుకాగా వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి సాయిలుకు రూ.44వేలు, మోటే బుచ్చమ్మ రూ.38వేలు చెక్కులు మంజూరు కాగా గురువారం లబ్ధిదారులకు టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వీరమల్ల బాలేశ్వర్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మోటే నరసింహ, ఉపసర్పంచ్ పొట్టోల పార్వతమ్మ, మోటె లింగస్వామి, ఉలిపే పాండు, కౌడే వీర మల్లయ్య, రాములు, నిమ్మల శంకరయ్య, మోటే బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల కోసం సమ్మె చేస్తాం..

దామరచర్ల మార్చి 2 ప్రభాతవార్త



అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మె చేసేందుకు సిద్ధమవుతామని సిఐటియు మండల కన్వీనర్ భైరం దయానంద్ హెచ్చరించారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు కనీస వేతనం పెంచాలని, పింఛన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పొరుగు రాష్ట్రాలలో అంగన్‌వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పెన్షన్, హెల్త్‌కార్డులు, ఇతర ఉపకారాలను అందిస్తున్నారని, ఇక్కడ మాత్రంఉద్యోగ భద్రత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ కార్యాలయంలో అందజేశారు. ఆయన వెంట ఎస్‌కె.సుభానీ, కరీముల్లా తదితరులున్నారు.

## అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించిన జడ్‌పి సిఈవో

దామరచర్ల మార్చి 2 ప్రభాతవార్త

పలు పథకాలలో భాగంగా మండలంలో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రగతిని పరిశీలించేందుకు జడ్‌పిసీఈవో ఎన్.ప్రేమ్‌కరణ్‌రెడ్డి గురువారం పరిశీలించారు. అనంతరం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఐకెపి, ఉపాధిహామీ, ఎండివో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం నుంచి నిధులు రావడంలో ఎలాంటి ఆటంకాలు లేవని ఉద్యోగులు అందరి సహకారంతో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జివిఎస్.మూర్తి, ఎంపిపి ధీరావత్ నందిని, జడ్‌పిటిసి ఆంగోతు లలిత తదితరులు పాల్గొన్నారు.

## మండల వాసి పి.యశోదకు డాక్టరేట్

వలిగొండ ప్రభాతవార్త:



మండలం లోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన పి.యశోద భోనగిరి మండలం లోని కోనూరు జడ్పీహెచ్‌ఎస్‌లో హిందీ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుంది. ఉస్మానియా యూనివర్సిటీ హిందీ విభాగం సమకాలీన దళిత కహానీ యోమే ఔర్ హౌరా సామాజిక చేతన అని అంశంపై ప్రతిభ పార్కర్ పర్యవేక్షనలో పరిశోధన పూర్తి చేసినందున ఓయూ పరీక్షలు విభాగం డాక్టరేట్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నాకు పరిశోధనకు సహకరించి ప్రొఫెసర్లకు, తోటి ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్నికలు ముగియగానే ధరలు పెంచడం బిజెపికి పరిపాటి: ఎమ్మెల్యే



త్రిపురారం,మార్చి 2 ప్రభాతవార్త
దేశంలోనే వివిధ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు ముగియగానే పెట్రో ఉత్పత్తుల ధరలు పెంచడం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ అనవాయితీగా మారిందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. పెంచిన వంటగ్యాస్ ధరలను నిరసిస్తూ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కెటిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మండలకేంద్రంలో మహిళలు, పార్టీ శ్రేణులతో భారీ ర్యాలీ నిర్వహించి ఖాళీ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేయడంతో పాటు రోడ్డుపై కట్టెల పొయ్యితో వంటవార్పు చేసి వినూత్న నిరసన తెలియజేశారు. ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్‌తో కలిసి మాట్లాడుతూ గత 9ఏళ్లుగా కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం రూ.400లు ఉన్న సిలిండర్ ధరను రూ.1200లకు పెంచిందని, మహిళా దినోత్సవం సందర్భంగా దేశ మహిళలకు మోడి సిలిండర్ ధరల పెంపు కానుకగా ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నరేందర్, ఎఎంసి డైరెక్టర్ తిక కనబోయిన నాగరాజుయాదవ్, దైద రవి, మండల మహిళా అధ్యక్షురాలు మాదా ధనలక్ష్మి, నాయకులు రామచంద్రయ్య, రాయనబోయిన వెంకటేశ్వర్లుయాదవ్, జానయ్య, మడుపు వెంకటేశ్వర్లు, సర్పంచులు ధనావత్ సుశీల్‌నాయక్, మజ్జుగిర్ శ్రీనివాస్, చిమట మట్టయ్యతో పాటు పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు చందునాయక్, వనజ, జంగిలి శ్రీనివాస్, యాదయ్య, సుమలత, రాములు, జేరిపోతుల నాగయ్యతో పాటు వివిధ గ్రామాల

# దళితులు, బలహీనవర్గాలపై జరుగుతున్న దాడులను ఖండించాలి




మిర్యాలగూడ రూరల్, మార్చి 2 ప్రభాతవార్త
ఆర్‌ఎస్‌ఎస్ ప్రాధ్యలంతో రాష్ట్రంలో దళితులు, బలహీనవర్గాలపై జరుగుతున్న భౌతిక దాడులను ఖండించాలని కులవివక్ష పోరాట సమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించిన సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి పాలిత రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణ రాష్ట్రంలో కూడా మతోన్మాద శక్తుల అరాచకాలు పెరిగిపోతున్నాయని, వాటిని అడ్డుకునేందుకు పౌరసమాజం ఉద్యమించాలన్నారు. పూలే, అంబేడ్కర్ జయంతుల సందర్భంగా మార్చి, ఏప్రియల్ మాసాలను మహనీయుల మాసాలుగా ప్రకటించి రాజ్యాంగ, రిజర్వేషన్ల పరిరక్షణతో పాటు ప్రభుత్వరంగ సంస్థలు కాపాడుకునేందుకు పెద్ద ఎత్తున దళితులను చైతన్యపరచనున్నట్లు తెలిపారు. దళితులకు దళితబంధుతో పాటు ఎస్‌సి కార్పోరేషన్ రుణాలను అందించాలన్నారు. వైద్య విద్యార్థిని ప్రీతి మృతికి కారకుడైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు రెమడాల పరుశురాములు, నాయకులు కోడిరెక్క రాధిక, మల్లయ్య, పాపారావు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



మిర్యాలగూడ అర్బన్, మార్చి 2 ప్రభాతవార్త
విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని విద్యుత్ కార్యాలంయ ఎదుట అధికారులు, సిబ్బంది మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జిలతో గురువారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మిర్యాలగూడ విద్యుత్‌శాఖ డివిజన్ పిఆర్‌సి జెఎసి నాయకులు, విద్యుత్ బిసి సంఘం రాష్ట్ర నాయకులు మారం శ్రీనివాస్, 1104 యూనియన్ డివిజన్ అధ్యక్షులు కాశోజు సోమాచారి, 327 యూనియన్ డివిజన్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఎస్‌సి,ఎస్‌టి అసోసియేషన్ నాయకులు అశోక్, రాజేశ్వర్‌రావులు మాట్లాడుతూ తమ డిమాండ్లు పరిష్కరించేందుకు వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర పిఆర్‌సి జెఎసి పిలుపు మేరకు విద్యుత్ కార్యాలయం ఎదుట, జనరేటింగ్ స్టేషన్ల వద్ద, మార్చి 3,4 తేదీల్లో సర్కిల్ కార్యాలయాలు, కార్పొరేట్ కార్యాలయం జనరేటింగ్ స్టేషన్ల వద్ద భోజన విరామ సమయంలో డెమోని స్ట్రేషన్ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి మిర్యాలగూడ డివిజన్ నాయకత్వం పూర్తిస్థాయిలో రేపు నల్లగొండ సర్కిల్ కార్యాలయంలో ఎదుట నిరసన కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఇలు వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, కిషన్‌లాల్, రవీందర్‌రెడ్డి, ఉద్యోగులు, కార్మికులు, మహిళా ఉద్యోగులు శివరామకృష్ణ, షఫీఖాన్, శ్రీనివాస్, సురేష్, భాస్కర్, నరసింహా, వీరభద్రం, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, కృష్ణారెడ్డి,విజయశేఖర్, కోటేశ్వరరావు, ఫాతిమా, సుగుణమ్మ, అనసూర్య, ప్రమీల, జరీనా, భార్గవి, కవిత తదితరులు పాల్గొన్నారు.

# నేడు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల డ్రా: ఆర్‌డిఓ చెన్నయ్య

మిర్యాలగూడ క్రైం,మార్చి 2 ప్రభాతవార్త
మిర్యాలగూడ పట్టణ పరిధిలో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల కేటాయింపుకు దరఖాస్తుల విచారణ పూర్తయిందని, దరఖాస్తుదారుల జాబితా అయా వార్డుల్లో ప్రదర్శిస్తున్నట్లు మిర్యాలగూడ ఆర్డీఓ బి.చెన్నయ్య గురువారం తెలిపారు. జాబితాపై ఈనెల 3న మధ్యాహ్నం 12గంటల లోపు అభ్యర్థనలు స్వీకరిస్తామని, 3గంటలకు వార్డు సభలో డ్రా పద్దతిలో లబ్దిదారుల ఎంపిక చేపట్టనున్నట్లు ఆర్డీఓ పేర్కొన్నారు.

# సిఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం: ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ క్రైం, మార్చి 2 ప్రభాతవార్త
ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరం లాంటిదని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం నియోజకవర్గ వ్యాప్తంగా 42మందికి మంజూరైన రూ.24లక్షల 81వేల సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, నల్లగొండ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డిలతో కలిసి లబిద్దారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్న నాయకులు కెసిఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అలగడప పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, నాయకులు నాగార్జునాచారి, వీరకోటిరెడ్డి, మట్టపల్లి సైదులుయాదవ్, అమరావతి సైదులు, పాశం నర్సింహారెడ్డి, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, మగ్దూంపాషా, పునాటి లక్ష్మినారాయణ, వజ్రం, కరుణాకర్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, చిర్ర మల్లయ్యయాదవ్, ఎలకాని సుజాతరమణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



త్రిపురారం,మార్చి 2 ప్రభాతవార్త
పూర్వప్రాథమిక విద్య, చిన్నారులు, బాలింతలు, గర్భిణీలు, కిశోరబాలికలకు అంగన్‌వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని మద్దూరి శ్రీనివాస్ అన్నారు. పోషన్ అభియాన్‌లో భాగంగా గురువారం సత్యనారాయణపురం గ్రామపంచాయతీ పరిధిలోని గోపాలపురం అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక సీమంత కార్యక్రమాన్ని సూపర్‌వైజర్ విజయలక్ష్మి అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోగుల వెంకన్న, అంగన్‌వాడీ టీచర్లు అమని, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సమస్యలను



# సిఎం దృష్టికి తీసుకెళ్తా: రంగారెడ్డి

మిర్యాలగూడ అర్బన్, మార్చి 2 ప్రభాతవార్త
అంగన్‌వాడీ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్తానని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. అంగన్‌వాడీ సమస్యల పరిష్కరం కోసం అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్వర్యంలో చేపట్టిన మూడు రోజుల సమ్మెలో భాగంగా రెండవ రోజు గురువారం అంగన్‌వాడీలు ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ చెన్నయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలపై ప్రభుత్వానికి లేఖరాస్తానని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంతో పాటు అసైన్ విధానాన్ని రద్దు చేయాలని, అంగన్‌వాడీలపై రాజకీయ వత్తిడిలను

# మృతుల కుటుంబ సభ్యులను



# పరామర్శించిన మాజీ మంత్రి వర్యులు

నూతనకల్, మార్చి 2, ప్రభాతవార్త:
మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేశ్వరం కోటమ్మ, చురుకండి రాంరెడ్డిలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను గురువారం మాజీ మంత్రి వర్యులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని అన్నారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పుల వేణారెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గుడిపాటి నర్సయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కల్లెం కృష్ణారెడ్డి, స్థానిక సర్పంచ్

# దత్తాత్రేయ ఆశ్రమ అభివృద్ధికి కృషి చేస్తా:



త్రిపురారం,మార్చి 2 ప్రభాతవార్త
మండలకేంద్రంలోని దత్తాత్రేయ ఆశ్రమాభివృద్దికి కృషి చేస్తానని సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆశ్రమ నిర్వాహకులకు రూ.20వేలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుడు దైనందిక జీవితంలో ఎదుర్కొంటున్న పలు సవాళ్లు, సమస్యలను అధికమించేందుకు దైవ సన్నిధిలో సేదతీరి మానసిక ప్రశాంతతను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో రాంమూర్తి నగిరి వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో మన బతుకులు మారవాయె

## టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి





ఆత్మకూర్ఎస్, మార్చి 2, ప్రభాతవార్త:
పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో మన బ్రతుకులు మారుతాయని ఆశించాము కానీ ముఖ్యమంత్రి కుటుంబం, మంత్రి జగదీష్‌రెడ్డి కుటుంబాలు మాత్రమే బాగుపడ్డాయని, మన బ్రతుకుల్లో ఎలాంటి మార్పు లేకుండా అలాగే ఉన్నాయని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి విమర్శించారు. గురువారం మహాపాదయాత్రలో భాగంగా 18వ రోజు బొప్పారం నుండి పాదయాత్ర ప్రారంభించి మిడతనపల్లి, మక్త కొత్తగూడెం వరకు కొనసాగింది. పాదయాత్రకు హాజరైన ప్రజానీకాన్ని ఉద్దేశించి రమేష్‌రెడ్డి ప్రసంగించారు. మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన ముత్యమంత్రి 9 సంవత్సరాలుగా ప్రజలను మభ్య పుచ్చి కాలం వెళ్లదీస్తున్నారని రమేష్‌రెడ్డి ఎద్దేవా చేశారు. నియోజకవర్గ సమస్యలను ప్రత్యేక్షంగా పరిశీలించడానికి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ పక్షాన పాదయాత్ర చేస్తున్నామని రమేష్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ గోపాల్‌రెడ్డి, రమణారెడ్డి, నామ ప్రవీన్, పానుగంటి మల్లారెడ్డి, స్వామి నాయుడు, అరవింద్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, గంగయ్య, నరేష్‌యాదవ్, సత్యం, లింగయ్య, గుర్వయ్య, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన



మద్దిరాల, మార్చి 2, ప్రభాతవార్త:
మండల పరిధిలోని వివిధ గ్రామపంచాయితీలలో అభివృద్ధి పనులకు గురువారం స్థానిక శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ శంకుస్థాపన చేశారు. మామిండ్ల మండవ పది లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి, 10 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం తూర్పు తండా గ్రామంలో ఐదు లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులు, 20 లక్షల రూపాయల వ్యయంతో నూతన గ్రామ పంచాయితీ భవనం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుభందు సమన్వయ సమితి కోఆర్డినేటర్ ఎస్ఎ రజాక్, జడ్పిటీసీ కన్నా సురాంబా, వీరన్న, ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర, వెంకన్న, వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, అధికారులు వివిధ గ్రామ పంచాయితీల సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన సిలిండర్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి



తుంగతుర్తి, మార్చి 2, ప్రభాతవార్త:
పెంచిన సిలిండర్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలో జరిగిన నిరసన కార్యక్రమంలో హాజరై ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక నిత్యవసర వస్తువుల ధరలను పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలను విపరీతంగా పెంచి ప్రజలపై భారాలను మోపుతుందని ఆవేధన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానం అమలు చేయకుండా ప్రజలపై భారం మోపుతుందని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని సీపీఎం పార్టీ పక్షాన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా నాయకులు బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్‌రెడ్డి, మండల నాయకులు గడ్డం ఎల్లయ్య, ముత్తయ్య, అంతయ్య, రమేష్, జానయ్య, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## సంతాప సభ



మోతె, మార్చి 2, ప్రభాతవార్త:
నాలుగు రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందిన ఎంపీడీఓ శంకర్‌రెడ్డి సంతాపం సభ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాల పాటు సంతాపం వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో పదవి విరమణ జరగాల్సి ఉండగా, అకస్మాత్తుగా గుండెపోటుతో శంకర్‌రెడ్డి మృతి చెందడం భాదకరమణి తెలిపారు. ప్రతి ఒక్కరితో కలిసిమెలిసి ఉండేవాడని, సార్ దగ్గరకు ఏదైనా పని ఉంటే వెంటనే చేసి పెట్టేవాడని పలువురు కొనియాడారు. ఇటు వంటి వ్యక్తి మన నుంచి దూరం కావడం భాదాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆశా, జడ్పిటీసీ పుల్లారావు, తాసిల్దార్ యాదగిరి, ఎంపీడీఓ వెంకటచారి, ఎంపీఓ హరిసింగ్ నాయక్, సర్పంచుల పోరం అధ్యక్షులు నరసింహారావు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

పెద్దవూర, మార్చి 2 ప్రభాతవార్త:
ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ లలితవెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పిల్లి శంకర్, వార్డు మెంబర్ తుమ్మలపల్లి సుధాకర్‌రెడ్డి, బూరుగు సైదులు, కార్యదర్శి దస్రునాయక్, డాక్టర్ ప్రవళిక, ఆశావర్కర్ కళమ్మ, మంగమ్మ పాల్గొన్నారు.

## మంచి మిత్రుని కోల్పోయాం: జానారెడ్డి

పెద్దవూర, మార్చి 2 ప్రభాతవార్త:
కాంగ్రెస్ సీనియర్ నేత జిల్లా నాయకులు కర్నాటి కోటిరెడ్డి(77) అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైద్రాబాద్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొంది వారం రోజుల క్రితం కోలుకోని ఇంటికి తీసుకవచ్చారు. అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. తీవ్ర అనారోగ్యంతో మూడు నెలలపాటు ఆసుపత్రిలో ఉన్న కోటిరెడ్డి ఇటీవలే కొంత కోలుకుని పెద్దవూర తన ఇంటికి తిరిగి వచ్చారు. గురువారం ఉదయం ఆయన మృతి చెందారు. మాజీ కుందూరు జానారెడ్డి ఇంటికి వెళ్లి పూలదండ వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీకి తీరని లోటని మంచి మిత్రున్ని కోల్పోయామని దిగ్భ్రాంత్రి వ్యక్తం చేశారు. ఆయన వెంట కర్నాటి లింగారెడ్డి, శంకర్‌నాయక్, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, యాదగిరిగౌడ్, కూన్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, పాపిరెడ్డి, వన్‌రెడ్డి, రాంరెడ్డి, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## సంపూర్ణ అంధత్వం రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం



నూతనకల్, మార్చి 2, ప్రభాతవార్త:
అందత్వ రహిత సమాజ నిర్మాణమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంబించి మాట్లాడారు. కంటి వెలుగు శిబిరాలకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని వారన్నారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ కందాల దామోదర్‌రెడ్డి, సర్పంచ్ కొంపెల్లి రాంరెడ్డి, ఎమ్మార్వో జమీరుద్దీన్, మండల ఎంపీడీఓ ఇందిరా వైద్యాదికారి ఆశ్రీత, శిరీష, సుమాంజలి, రజిని, సీతారాంరెడ్డి, ఆశా కార్యకర్తలు మాణిక్యమ్మ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా



పెన్‌పహాడ్, మార్చి 2, ప్రభాతవార్త:
గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని స్థానిక పోస్టల్ సూపరిడెంట్ కార్యాలయం ఎదుట ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్, పెడరేస్ ఆఫ్ పోస్టర్ ఆర్గనైజేషన్ కేంద్ర సంఘాల పిలుపు మేరకు గురువారం ఒక్కరోజు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు జి. నాగరాజు, ఓ. లింగయ్య, పి. రవి మాట్లాడుతూ గ్రామీణ డాక్ సేవకులకు 12, 24, 36 సీనియార్టీ ఇంక్రిమెంట్ ఇవ్వాలని, వైద్య సౌకర్యం కలిపించి, గ్రూప్ ఇన్సూరెన్స్, గ్రేడ్యూట్ 5 లక్షలకు పెంచాలని, అధికారులు టార్గెట్స్ వేధింపులు తీసివేయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దివ్యశ్రీ, పుల్లయ్య, కరుణాకర్, మంగ్తె గోపి, సంజీవ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి: సీపీఎం



పెన్‌పహాడ్, మార్చి 2, ప్రభాతవార్త:
కేంద్ర ప్రబుత్వం ఇష్టానుసారంగా పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో కాళీ సిలిండర్‌తో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ పాల్గొని మాట్లాడుతూ ఎనిమిది ఏళ్ల క్రితం 400 రూపాయలు ఉన్న వంట గ్యాస్ సిలిండర్ ధర కేంద్ర ప్రభుత్వ విధానాలకు మూలంగా నేడు 1177.50 రూపాయలు పెంచిందన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ విధానాలు చూస్తుంటే మహిళలని మళ్లీ కట్టెల పోయిపై వంట చేసి కన్నీరు పెట్టే పరిస్థితి వచ్చిందన్నారు. కావున పెంచిన ధరలను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి పోరాటం నిర్వహిస్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుంజా వెంకటేశ్వర్లు, ఒగ్గు వెంకన్న, ఏలియా పుష్ప, కొండ మైసయ్య, రంగయ్య, మామిడి వెంకన్న, రవి, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సామర్థ్యాల పెంపునకు కృషి చేయాలి

**నడిగూడెం, మార్చి 2 ప్రభాతవార్త**

స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఎన్‌పిఎపి(న్యూ పెర్ఫార్మెన్స్ అప్రైజల్ పాలసీ) రెండవ దశలో భాగంగా 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులు చదవడం, రాయడంలో సామర్థ్యాలను గురుకుల విద్యాలయాల సంస్థల నల్లగొండ జిల్లా ఆర్‌సీవో హెచ్. అరుణకుమారి పరిశీలించారు. విద్యార్థులను చదివించి, రాయించి వారి సామర్థ్యాలను తెలుసుకున్నారు. పరీక్ష నిర్వహించి ఉపాధ్యాయులతో కరెక్షన్ చేయించి ఎన్ని మార్కులు పొందారో క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులు చదవడం, రాయడంలో పూర్తి స్థాయి సామర్థ్యాలు కలిగి ఉండేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. 10వ తరగతి, ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు తోడ్పడాలన్నారు. ప్రీ ఫైనల్ పరీక్షలో వచ్చిన మార్కులను తెలుసుకున్నారు.



పాఠశాలలో నూరు శాతం ఫలితాలు వచ్చేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్స్ ఎ. రవికృష్ణ, రేణుక, జూనియర్ లెక్చరర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాలు ఉన్నతంగా ఉండాలి



**నడిగూడెం, మార్చి 2 ప్రభాతవార్త**

పదవ తరగతి, ఇంటర్మీడియెట్ విద్యార్థులు ఎంచుకునే లక్ష్యాలు ఉన్నతంగా ఉండాలని ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి అన్నారు. స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో గురువారం జరిగిన పదవ తరగతి, ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఫేర్‌వెల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎన్నో ఆశలు పెట్టుకున్నందున వారి ఆశలను వమ్ము చేయకుండా విద్యార్థులంతా ఉత్తీర్ణులు కావాలన్నారు. నేర్చుకున్న విజ్ఞానాన్ని పది మందికి పంచాలన్నారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే లక్ష్యసాధన తేలిక అవుతుందన్నారు. గురుకుల పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులు ఎంతో మంది ఉన్నతులుగా ఎదిగాన్నారు. గురుకుల విద్యాలయాలు పేద విద్యార్థులకు వరమన్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమ ప్రారంభానికి ముందు సావిత్రిభాయి పూలే, ఎస్ఆర్ శంకరన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా స్థాయిలో జన విజ్ఞానవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ ఎ. రవికృష్ణ, రేణుక, లెక్చరర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు - మన బడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**అనంతగిరి, మార్చి 2 ప్రభాతవార్త**

మన ఊరు - మన బడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంఈవో సలీం షరీఫ్ అన్నారు. గురువారం మండలంలోని గోండ్రియాల ప్రాథమిక పాఠశాలలో మన ఊరు - మన బడి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. పనులు నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని గుత్తేదారుకు సూచించారు. మన ఊరు - మన బడి పథకంలో నిర్మిస్తున్న మంచి నీటి ట్యాంకు, వంటగది, మరుగుదొడ్లు, విద్యుత్, మరమ్మత్తులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. పనులు పూర్తి చేసి వసతులు విద్యార్థులకు అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఉపాధ్యాయులు హమీద్, మల్లిఖార్జున్, ఆర్.



శ్రీనివాసరావు, సిఆర్‌పి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోలాట బృందానికి నంది అవార్డు



**నడిగూడెం, మార్చి 2 ప్రభాతవార్త**

మండలంలోని ఎఖ్లాస్‌ఖాన్‌పేట హరే శ్రీనివాస కోలాట బృందానికి శ్రీశైలం దేవస్థానం నంది అవార్డును ప్రకటించింది. బృందం సభ్యులు గురువారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా బృందం సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, గోపి, సర్పంచ్ దొడ్డి మానస నర్సింహారావు, ఉపసర్పంచ్ రమేష్, కళమ్మ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# మహాధర్నాను విజయవంతం చేయాలి

**మునగాల, మార్చి 2 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కెటిఆర్ పిలుపు మేరకు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆదేశాల మేరకు నేడు కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో నిర్వహించే మహాధర్నాలో మండలంలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# తెలంగాణలో బిజెపి అధికారం ఖాయం

**నడిగూడెం, మార్చి 2 ప్రభాతవార్త**

ఈశాన్య రాష్ట్రాలలో బిజెపి విజయదుందుభి మోగించినందున రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని బిజెపి సీనియర్ నాయకులు వంగవీటి శ్రీనివాసరావు అన్నారు. త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ రాష్ట్రాల్లో బిజెపిని ప్రజలు గెలిపించారని తెలంగాణలో కూడా గెలవడం ఖాయమన్నారు. విద్యుత్, బస్, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదన్నారు. లిక్కర్ ధరలు నింగికంటాయన్నారు. దళిత బంధు, డబుల్ బెడ్‌రూమ్‌లు పూర్తి స్థాయిలో అమలు జరగడం లేదన్నారు. ధరణితో రైతులు సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. బిజెపి పట్ల ప్రజలు విశ్వాసంతో ఉన్నారన్నారు.

# వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం




**కోదాడ రూరల్, మార్చి 2 ప్రభాతవార్త**

కోదాడ వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి స్థానిక కెఎస్ అపార్టుమెంట్‌లో కోదాడ నియోజకవర్గ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన వంగవీటి శ్రీనివాసరావును పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పలవ ంచు అశోక్‌కుమార్ నాగజ్యోతి, డిస్ట్రిక్ట్ గవర్నర్ వంగవీటి వెంకటగురుమూర్తి, చల్లా విజయశేఖర్, జగిని ప్రసాద్, పైడిమర్రి సతీష్‌కుమార్, బండారు శ్రీనివాసరావు, ఎస్ఎస్‌రావు, ఆదారపు మధు, కాళంగి వెంకటేశ్వర్లు, వంగవీటి గురునాధం, ఓరుగంటి పాండు తదితరులు పాల్గొన్నారు.

# రేపాల లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం




**మునగాల, మార్చి 2 ప్రభాతవార్త**

మండల పరిధిలోని రేపాల గ్రామంలో వేంచేసియున్న స్వయంభు శ్రీ లక్ష్మీనర్సింహస్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. సిరిపురం నుండి స్వామి వారి రాకతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ముందుగా సిరిపురం నుండి స్వామి వారిని గ్రామానికి తీసుకువస్తున్న సందర్భంగా గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. గ్రామస్తులు, భక్తులు స్వామి వారికి ఘన స్వాగతం పలికారు. కోలాట బృందాలు, నృత్యాలతో స్వామి వారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అభ్యాస దీపికల పంపిణీ

**నడిగూడెం, మార్చి 2 ప్రభాతవార్త**



మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల్లో మంచి మార్కులు సాధించేలా అభ్యాస దీపికలను గురువారం ప్రధానోపాధ్యాయుడు యలమర్తి శౌరి పంపిణీ చేశారు. సైన్స్, గణితం, సోషల్ సబ్జెక్టులకు సంబంధించిన మెటీరియల్‌ను అందజేశారు. ఒత్తిడి లేకుండా విద్యార్థులు చదువుకుని మంచి మార్కులు సాధించేందుకు అభ్యాస దీపికలు తోడ్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణుగోపాలరావు, మోతీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నడిగూడెం, మార్చి 2 ప్రభాతవార్త

కళ్యాణలక్ష్మి పేదలకు వరమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం మండలం లోని తెల్లబెల్లి, ఎఖ్లాస్‌ఖాన్‌పేట, రామాపురం, చాకిరాల, రత్నవరం గ్రామాల్లో కళ్యాణలక్ష్మి, షాదీము బారక్, ముఖ్యమంత్రి సహాయనిధి పథక చెక్కులను పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. రూ. 15 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఆరోగ్య తెలంగాణ దిశగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నట్లు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, సర్పంచ్‌లు దేవబత్తిని వెంకట నర్సయ్య, దొడ్డి మానస నర్సింహా రావు, వగడాల పద్మ ప్రభాకర్‌రెడి , అనసూయమ్మ, గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, వీరస్వామి, సింగిల్‌విండో చైర్మన్ పుట్టా రమేష్,



నర్సిరెడ్డి, అనంతుల అంజనే యులు, బడేటి చంద్రయ్య, శ్రీని వాసరెడ్డి, బొల్లం శ్రీనివాస్, నల మాద నారాయణరావు, నాయకులు చినకోటిరెడ్డి, నగేష్, శ్రీనివాస్, వీరగోవింద్, లాల్ మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ భిక్ష కాదు... ఉద్యోగుల హక్కు

కోదాడ టౌన్, మార్చి 2 ప్రభాతవార్త

పెన్షన్ ప్రభుత్వాలు ఇచ్చే భిక్ష కాదని, అది ఉద్యోగుల హక్కు అని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు లింగ అరుణ, రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ తూపురాని సీతారాంలు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని పబ్లిక్ క్లబ్‌లో ఈదర సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. నేడు అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ, పెన్షనర్స్, కార్మిక వ్యతిరేక వైఖరి విధానాలను అవలంభిస్తున్నాయని పేర్కొన్నారు. పెన్షన్ అనేది



ఉద్యోగి హక్కు అని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ఉల్లంఘించి 2004 నుండి కేంద్ర, రాష్ట్ర సర్వీసుల్లో ఉద్యోగులకు పెన్షన్ లేకుండా తీరని నష్టం చేశాయని ప్రభుత్వాలపై అందరినీ కలుపుకుపోయి ఐక్య పోరాటాలు చేసే దిశగా ఈ సంఘం ఆవిర్భవించిందన్నారు. పెన్షనర్లకు 1వ తేదీన పెన్షన్లు చెల్లించడంతో పాటు ఈహెచ్ఎస్ హెల్త్ కార్డులపై కాంట్రిబ్యూషన్ లేకుండా వైద్యం కల్పించాలని, పిఆర్‌సి రికమండ్ చేసిన 20 సంవత్సరాల సర్వీస్‌కు పూర్తి పెన్షన్ చెల్లించడంతో పాటు కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లకు ఇన్‌కమ్ ట్యాక్స్ రద్దు చేయాలని, పొదుపు పరిమితి పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బెడిద సోమయ్య, ఈదర సత్యనారాయణ, నర్సిరెడ్డి, బండారు రంగారావు, గడ్డం వెంకటరెడ్డి, ముండ్రా బసవయ్య, వీరబాబు, అంజయ్య, సత్యనారాయణ, శివరాం, కృష్ణయ్య, పద్మావతి, జనార్ధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# మహాధర్నాను జయప్రదం చేయాలి

కోదాడ రూరల్, మార్చి 2 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపు మేరకు గురువారం పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో నిర్వహించే మహాధర్నాలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, అనుబంధ సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు రూ. 400 ఉన్న గ్యాస్ సిలిండర్ ధర నేడు రూ. 1200లకు చేరిందన్నారు. పెరుగుతున్న గ్యాస్ ధరలతో ప్రజలు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నా కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బిజెపికి గత పాలకులకు పట్టిన గతే పడుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా నేడు




బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నాలో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లోని పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామశాఖ బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## 5న ఉర్లుగొండలో ఉచిత వైద్య శిబిరం



కోదాడ రూరల్, మార్చి 2 ప్రభాతవార్త

పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన మోతె మండలంలోని ఉర్లుగొండ గ్రామంలో ఖమ్మం సంకల్ప, సీ స్టార్ హాస్పిటల్‌లోని అనుభవజ్ఞులైన వైద్య బృందంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పందిరి ఫౌండేషన్ చైర్మన్ పందిరి నాగిరెడ్డి, ఫౌండేషన్ గౌరవ సలహాదారులు ఎస్ఎస్‌రావులు తెలిపారు. గురువారం ఎంఎస్ కళాశాలలో ఉచిత వైద్య శిబిరానికి సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించిన సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ మెడికల్ క్యాంపులో రూ. 3 వేలు విలువ చేసే ఉచిత పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే విధంగా మందులను కూడా ఉచితంగా అందజేస్తారని తెలిపారు. ఉర్లుగొండ, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పందిరి ఫౌండేషన్ సభ్యులు జలంధర్, బాలాజి, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్పోరేట్ విద్యా సంస్థలను రద్దు చేయాలి

మునగాల, మార్చి 2 ప్రభాతవార్త

కార్పోరేట్ విద్యా సంస్థలను తెలంగాణలో రద్దు చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు పుల్లూరి సింహాద్రి గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యార్థులను మానసికంగా, శారీరంగా హింసకు గురిచేస్తూ విద్యాబోధనలు చేస్తూ ర్యాంకుల వేటలో విద్యార్థుల పట్ల అనుచిత వ్యాఖ్యలతో విద్యార్థులను అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తూ వారి ఆత్మహత్యలకు కారకులవుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే తెలంగాణలో కార్పోరేట్ విద్యా వ్యవస్థను రద్దు చేస్తానని ప్రగల్బాలు పలికిన సీఎం కేసీఆర్ నేడు కార్పోరేట్ విద్యా వ్యవస్థకు కొమ్ముగాస్తున్నారని, విద్యార్థుల ఆత్మహత్యలకు పరోక్షంగా ప్రభుత్వం కారణమవుతుందన్నారు. ఇకనైనా ఈ కార్పోరేట్ విద్యా సంస్థలను రద్దు చేసిన కామన్ విద్య తీసుకురావాలని డిమాండ్ చేశారు. సాత్విక్ ఆత్మహత్యకు కారకులైన అందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్పోరేట్ విద్యా సంస్థల్లో విద్యార్థుల ఆత్మహత్యలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## టియుడబ్ల్యుజెహెచ్ 143 మండల కమిటీ ఎన్నిక



అనంతగిరి, మార్చి 2 ప్రభాతవార్త

టియుడబ్ల్యుజెహెచ్ 143 యూనియన్ మండల నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ యూనియన్ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజిగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి హరికిషన్, కోశాధికారి పడిశాల రఘు, యూనియన్ నియోజకవర్గ అధ్యక్షులు వంగవీటి శ్రీనివాసరావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు తమ సమస్యల సాధనకు కృషి చేయాలన్నారు. యూనియన్‌ను బలోపేతం చేసి తమ హక్కులను సాధించుకోవాలన్నారు. మండలంలో జర్నలిస్టుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షుడిగా నకిరేకంటి నాగేంద్రబాబు, ప్రధాన కార్యదర్శిగా తూనం సాయితేజ, ఉపాధ్యక్షులుగా ఇరుగు వెంకటేశ్వర్లు, కోశాధికారిగా బానోతు సతీష్, సహాయ కార్యదర్శిగా కృష్ణను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీని తోటి జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జిల్లా ఉపాధ్యక్షులు బూర సత్యనారాయణ, జిల్లా ప్రెస్‌క్లబ్ కార్యదర్శి కొలిచలం శ్రీనివాస్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గుడిమెట్ల రామకృష్ణ, సీనియర్ జర్నలిస్టులు మాతంగి సురేష్, తంగెళ్లపల్లి లక్ష్మణ్, తూములూరి సత్యనారాయణ, కొలిచలం నరేష్, నకిరేకంటి కరుణాకర్, మట్టపల్లి ఉపేందర్, దారెల్లి అనిల్, హర్షబాబు, తూనం వెంకటేశ్వర్లు, కొత్తపల్లి ఉపేందర్, మాతంగి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై జరుగుతున్న వేధింపులు, అత్యాచారాలను అరికట్టాలి

కోదాడ టౌన్, మార్చి 2 ప్రభాతవార్త



మహిళలపై జరుగుతున్న దాడులు, వేధింపులను అరికట్టాలని ప్రగతి మహిళా మండలి అధ్యక్షురాలు నూనె సులోచన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ప్రగతి మహిళా మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా సభ్యుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రోజు రోజుకు మహిళలపై జరుగుతున్న దాడులు, వేధింపులను అరికట్టాలని ఖ ండిస్తూ ఇటీవల చనిపోయిన పీజీ వైద్య విద్యార్థిని ప్రీతి కి సంతాపం తెలియజేశారు. సరైనా సాక్ష్యాధారాలతో ఇలాంటి సైకోలకు ఉరిశిక్ష విధించాలని, ప్రీతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండి న్యాయం చేయాలని కోరారు. ప్రతి కాలేజీలో ఫస్టియర్ నుండే ర్యాగింగ్‌ను నిషేధమని నోటీస్ బోర్డులో పెట్టాలని, సీనియర్ విద్యార్థులు జూనియర్లపై చేసే ర్యాగింగ్‌ను అరికట్టాలని, ఇలాంటివి పునరావృతం కాకుండా చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని కోరారు. అదే విధంగా ఈ నెల 8వ తేదీన జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వంటిపులి రమా, కోశాధికారి ఇమ్మడి శ్రీకల్పన, కార్యదర్శి పాలూరి ఈశ్వరి, కార్యదర్శి బండ్ల దీప, దొగుపర్తి హైమావతి, మాతంగి శైలజ, ఎం. తిరపతమ్మ, కనకమ్మ, అనురాధ, కల్పన, ఉమ, శ్రీదేవి, రమా, భవాని తదితరులు పాల్గొన్నారు.

## మహాధర్నాను విజయవంతం చేయాలి

అనంతగిరి, మార్చి 2 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కెటిఆర్ పిలుపు మేరకు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆదేశాల మేరకు నేడు కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో నిర్వహించే మహాధర్నాలో మండలంలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గింజుపల్లి రమేష్ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామశాఖ బాధ్యులు, మహిళా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### రూ. 50 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన



**చిట్యాల రూరల్, మార్చి 2 ప్రభాతవార్త**

భారతదేశంలో ఏ నాయకుడు చేయని విధంగా అన్ని వర్గాల గురించి ఆలోచించే నాయకుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అని, రాష్ట్రంలో మూడోసారి రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం మండలంలోని గుండ్రాంపల్లిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా రూ. 35 లక్షలతో నిర్మాణం చేపట్టనున్న భవనాలకు ఆయన భూమి పూజ చేశారు. అదే విధంగా రూ. 15 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనుల శిలాఫలకాన్ని ప్రారంభించారు. మహిళలు, పార్టీ శ్రేణులు కోలాట నృత్యాలతో డప్పు చప్పుళ్లతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌళిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ అధికారులే తెలంగాణ రాష్ట్రం బేష్ అని చెప్పి అవార్డులు ప్రకటిస్తుంటే భాజపా నాయకులు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. రైతుబంధు, ఫించన్లు, రైతు భీమా, మిషన్ భగీరథ, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ ఇలా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు సాగుతుందని, రాష్ట్రంలో సంక్షేమ సంక్షేమ పథకాల అమలుతో పేదలకు లబ్ధి చేకూరిందన్నారు. గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠదామాలు, సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, డంపింగ్ యార్డులు, చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లు వంటి వాటిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్వంత ఇంటి స్థలం కలిగిన అర్హులైన ప్రతి ఒక్కరికి మూడు లక్షల రూపాయలతో నిర్మించనున్నట్లు తెలిపారు. గుండ్రాంపల్లి నుండి ఏపూరు మీదుగా పేరేపల్లి వరకు అలాగే గుండ్రాంపల్లి నుండి వెల్లంకి బిటి రోడ్డు పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తి అయిందన్నారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను పెంచి సామాన్యులపై కేంద్ర ప్రభుత్వం భారం మోపుతుందని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో బిజెపికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పి మరోసారి సీఎం కెసిఆర్‌కు ప్రజలు అలండగా నిలవాలన్నారు. గ్రామానికి చెందిన ఆ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు చెరుకుపల్లి శశిరేఖ భర్త మహేష్ ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఆయన మహేష్ ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, వైద్యుల సలహాలు పాటిస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొలను సునీత వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, సర్పంచ్‌లు రత్నం పుష్పమ్మ నర్సింహ, ఈసం బాబు, ఎంపిటిసిలు దుబ్బ పద్మకుమారస్వామి, దేవరపల్లి సత్తిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు షేక్ మోసీన్, ఎంపీడీవో లాజర్, ఎంఈవో కూకుట్ల నర్సింహ, ఎస్ఎంసి చైర్మన్ బస్సు మధుసూదన్, బత్తుల నర్సింహగౌడ్, మాజీ సింగిల్‌విండో చైర్మన్ రాచకొండ కృష్ణయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల అయిలయ్యయాదవ్, కల్లూరి మల్లారెడ్డి, గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు మారగోని శివశంకర్‌గౌడ్, బుస్సు వరప్రసాద్, దేవాలయ చైర్మన్ కోయగూర నర్సింహ, ఆర్ఎస్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు భీమిడి చిన్నవెంకటరెడ్డి, నాయకులు కొలను సతీష్‌గౌడ్, తుమ్మల నాగరాజురెడ్డి, గోపగోని నర్సింహ, బొడిగె బాలరాజు, బుస్సు లింగస్వామి, బుస్సు భిక్షపతి, చెరుకు మధుసూదన్, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, ఆకుల శ్రీను, బొడిగె సాయికుమార్, బండారు ప్రభాకర్‌రెడ్డి, కుంభం భాషయ్య, చెరుకుపల్లి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ ధరలు తగ్గించాలని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

**నిడమనూరు, మార్చి 2 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా గురువారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు రూ. 400 ఉన్న గ్యాస్ సిలిండర్ ధర నేడు రూ. 1200లకు చేరిందన్నారు. పెరుగుతున్న గ్యాస్ ధరలతో ప్రజలు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నా కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రజా



వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బిజెపికి గత పాలకులకు పట్టిన గతే పడుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా నేడు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు, ధర్నాలు, రాస్తారోకోలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తాటి సత్యపాల్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు పెద్దమము యాదయ్య, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దాసు, నాయకులు బొల్లం రవి, కళావతి, ఆలంపల్లి రమేష్, శ్రీలత, నరేందర్, సత్యనారాయణ, సర్పంచ్‌లు శ్రీను, వంక బ్రహ్మణ, పిల్లి రమేష్, నన్నెబోయిన రవి, సైదులు, రేకులగడ్డ దేవస్థాన చైర్మన్ జాల పాపయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింగ్ లచ్చయ్య, మండల అధికార ప్రతినిధి లక్మామల మధుబాబు, బొల్లం సైదులు, భాస్కర్, ఉపేందర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# న్యాయం చేయాలంటూ పోలీస్ స్టేషన్ ఎదుట మహిళ ధర్నా



**నిడమనూరు, మార్చి 2 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదుట ఓ మహిళ ప్రియుడు మోసం చేశాడని, తనకు న్యాయం చేయాలంటూ కుటుంబ సభ్యులతో కలిసి గురువారం ధర్నాకు దిగిన సంఘటన చోటుచేసుకుంది. మాడుగులపల్లి మండలానికి చెందిన ఓ దళిత మహిళ గత కొన్ని నెలలె క్రితం ఇదే గ్రామానికి చెందిన కారంపూడి శ్రీనివాస్‌తో సదరు మహిళకు పరిచయం ఏర్పడింది. కాగా ఇద్దరి స్నేహానికి గుర్తుగా ఒక ఆడపిల్లకు జన్మనిచ్చింది. కాగా విషయమై సదరు మహిళా పెళ్లి చేసుకోమని పట్టుబట్టడంతో శ్రీనివాస్ పెద్ద మనుషుల మధ్య ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం. కాగా ఒప్పందం విషయమై బయట పెట్టకుండా ఇరువర్గాలు ఒప్పందాలు చేసుకున్నారు. ఇది జరిగిన కొన్ని రోజుల తరువాత శ్రీనివాస్ వివాహం చేసుకున్నట్లు ఆరోపించారు. తనకు న్యాయం చేయాలంటూ మహిళ పలుమార్లు శ్రీనివాస్‌ను నిలదీయగా తప్పించుకు తిరుగుతున్నాడని భాదితురాలు పేర్కొంది. ఇదే విషయమై పెద్ద మనుషుల ఆశ్రయించగా ఎటువంటి హామీ రాకపోవడంతో గురువారం భాదితురాలు తన పాప, కుటుంబ సభ్యులతో కలిసి న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగింది. ఈ విషయమై హాలియా సీఐ గాంధీనాయక్, ఎస్ఐ శోభన్‌బాబులు మహిళకు న్యాయం చేసే విధంగా హామీ ఇవ్వడంతో భాదితురాలు ధర్నా విరమించారు. ఇదిలా ఉండగా కారంపూడి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ఊరిలో లేకపోవడం గమనార్హం.

## పెరిగిన సిలిండర్ ధరలతో సామాన్యులపై అదనపు భారం

**చిట్యాల, మార్చి 2 ప్రభాతవార్త**

కేం ద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలతో సామాన్యుడిపై అదనపు భారం పడుతుందని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకటరెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్, స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యల పిలుపు మేరకు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఖాళీ సిలిండర్లతో నిరసన కార్యక్రమం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, ఎంపిపి కొలను సునీత వెంకటేష్, పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల ఐలయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, పార్టీ నాయకులు మెండె సైదులు, జిట్ట చంద్రకాంత్, కల్లూరి మల్లారెడ్డి, గుండెబోయిన సైదులు, కొలను సతీష్, రాచకొండ కృష్ణయ్య, శీల సత్యనారాయణ, సిలివేరు శేఖర్, జిట్టా బొందయ్య, ఎండి షీకూర్, రుద్రవరం యాదయ్య, దాసరి నరసింహ, జయవరపు శివ, ముబీన్, చిత్రగంటి ప్రవీణ్‌లతో పాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహాధర్నాను విజయవంతం చేయాలి

**మర్రిగూడ, మార్చి 2 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కెటిఆర్ పిలుపు మేరకు మండల కేంద్రంలో మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నాలో మండలంలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాపోలు యాదగిరి గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామశాఖ భాద్యులు, మహిళా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మహిళలు సాధికారత సాధించాలి

**మర్రిగూడ, మార్చి 2 ప్రభాతవార్త**



మహిళలు సాధికారత సాధించాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ యశోద అన్నారు. గురువారం మండల పరిధిలోని యరుగండ్లపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత ్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు మహిళా ప్రజాప్రతినిధులు, ఉద్యోగులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ మాడెం శాంతమ్మ మాట్లాడుతూ ఆడ పిల్లలంతా ఉన్నత చదువులు చదివి అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు మాధవి, కార్యదర్శి పద్మ, ఎఎన్ఎంలు, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**మర్రిగూడ, మార్చి 2 ప్రభాతవార్త**

మండల పరిధిలోని యరుగండ్లపల్లి గ్రామంలోని గ్రామపంచాయితీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం గ్రామ సర్పంచ్ మాడెం శాంతమ్మ వెంకటయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కంటి వెలుగును ప్రజలంతా సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పద్మ, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది, ఎఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.



# హ్యాండ్ బాల్ క్రీడాకారులకు ఆర్థిక సహాయం చేసిన బచ్చుపల్లి గంగాధర్ రావు

నకిరేకల్, మార్చి 2, (ప్రభాతవార్త):



మంగలపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా జూనియర్ హ్యాండ్ బాల్ సెలక్షన్‌కి ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజిఆర్ అనంతరం క్రీడాకారుల జెర్సిలకి మరియు క్రీడాకారుల రవాణా ఖర్చుల నిమిత్తం రూ. 14వేలు ఆర్థిక సహాయాన్ని పిఈటి పుల్లయ్యకి అందించిన బిజిఆర్ అనంతరం వారు మాట్లాడుతూ క్రీడాకారులు ఉత్తమ ప్రతిభకనబర్చి నల్లగొండ జిల్లా పేరును రాష్ట్ర స్థాయిలో నిలపాలన్నారు. సెలక్షన్ అయిన క్రీడాకారులు 8రోజుల శిక్షణ నిమిత్తం నిజామాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో నల్లగొండ జిల్లా తరుపున పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు పెరుమాళ్ళనాగయ్య, ప్రదానోపాధ్యాయులు సత్యనారాయణ, గ్రామ పెద్దలు బచ్చుపల్లి ప్రకాష్‌రావు, గ్రామ అయ్యగారు మోహన్‌రావు పంతులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు బిజిఆర్ సైన్యం ప్రతినిధులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలపై నిరసిస్తూ మోడి దిష్టి బొమ్మ దగ్ధం

నకిరేకల్, మార్చి 2, (ప్రభాతవార్త):



నల్లగొండ జిల్లా నకిరేకల్ మండల కేంద్రములో మెయిన్ సెంటర్‌లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వము పెంచిన నిత్యావసర వస్తువైన గ్యాస్ ధరలపైన మోడి దిష్టిబొమ్మని తగలబెడుతున్న సిపిఎం పార్టీ జిల్లా కమిటీ కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల మరియు మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌రెడ్డి గౌడ్, టౌన్ కార్యదర్శి వంటపాక వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి మర్రి వెంకటయ్య, మహిళా సంఘం నాయకురాలు నాగమణి పన్నాల శశికళ, కంబాలపల్లి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ ధర పెంపును నిరసిస్తూ ధర్నా

నకిరేకల్, మార్చి 2, (ప్రభాతవార్త):

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధర పెంపును నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటిఆర్ పిలుపు మేరకు నకిరేకల్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళలతో కలిసి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించిన పార్లమెంట్ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ మరియు నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, జెడ్పిటిసి మాద ధనలక్ష్మినగేష్ గౌడ్, నకిరేకల్ మండల అధ్యక్షుడు నవీన్‌రావు, టౌన్ అధ్యక్షులు నల్లపురెడ్డి సైదిరెడ్డి, నకిరేకల్ మున్సిపాలిటి కౌన్సిలర్స్,పట్టణ అధ్యక్షుడు, మండలపార్టీ అధ్యక్షులు, వార్డు ప్రజలు ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# ఆలయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి : తండు సైదులు గౌడ్

తిప్పర్తి, మార్చి 2, (ప్రభాతవార్త):



ఆలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ జడ్పిటిసి చంద్రం ఫౌండేషన్ చైర్మన్ తండు సైదులు గౌడ్ అన్నారు. మండలంలోని మామిడాల గ్రామంలో గురువారం రేణుక యల్లమ్మ ఆలయ నిర్మాణ శంకుస్థాపనకు అతిథిగా హాజరై గ్రామ సర్పంచ్ బొల్లెద్దు నాగరాణి అంబేద్కర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి 100 బస్తాల సిమెంట్ ఇస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్ 20బస్తాల సిమెంట్ ఇస్తున్నట్లు తెలిపారు. సందర్భంగా తండు సైదులు గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తన ఆహ్వానం మేరకు గ్రామంలో గ్రామ దేవతల ఆలయాలకు తన వంతు సహకారం గత 15 సంవత్సరాలుగా అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలలో గుడి బడితో పాటు గ్రామాభివృద్ధి తోడ్పాటు ప్రతి ఒక్కరూ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్, సరస్వతి, భాస్కర్, జ్యోతి, సైదులు గౌడ్, చెన్నకేశవ గౌడ్, బుల్లెట్ సురేష్, శ్రీను, పరుశరాములు, అంజి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్‌పై పెంచిన ధరలను తగ్గించాలి

## తిప్పర్తిలో అద్దంకి నార్కట్‌పల్లి రాష్ట్రీయా రహదారిపై రాస్తారోకో

## జెడ్పి ఫ్లోర్ లీడర్ పాశం రామ్‌రెడ్డి

తిప్పర్తి, మార్చి 2, (ప్రభాతవార్త):



తిప్పర్తి మండల కేంద్రంలోని అద్దంకి నార్కట్‌పల్లి రహదారిపై జెడ్పి ఫ్లోర్ లీడర్ పాశం రామ్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు కలిసి రాస్తారోకో చేసి వంట గ్యాస్ సిలిండర్లపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ల ధరలను వెంటనే తగ్గించాలని సామాన్యునికి భారం పడకుండా చూసే బాధ్యత ఉన్నదని అన్నారు. డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, వైస్ఎంపిపి వెంకట్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ రమేష్, మర్రి యాదగిరి, కోన జానయ్య, పోకల సతీష్, తిప్పర్తి మాజీ సర్పంచ్ జాకటిమోష, జిల్లా నాయకులు కందుల లక్ష్మయ్య, కొమ్ముగిరి, మహ్మద్ బాబర్, పల్లె జానయ్య, చెరుకుపల్లి సురేందర్, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గన్నారు.

# రైతులకు బాసటగా రామ్‌రెడ్డి

తిప్పర్తి, మార్చి 2, (ప్రభాతవార్త):



మండలంలోని డి39 సాగునీటి కాలువ కింద ఎండిపోతున్న వరి పంట పైర్లు తిప్పర్తి మండల పరిధిలోని డి39 సాగునీటి ఆయకట్టు గ్రామాలైన రామలింగాలగూడెం, జంగారెడ్డిగూడెం, తానేధార్‌పల్లి, కంకణాలపల్లి, కొరివేనిగూడెం సాగునీరు అందకపోవడంతో వరి పంటల పైర్లు ఎండిపోతున్నాయి. గురువారం నల్లగొండ జెడ్పిటిసి పాశం రామ్‌రెడ్డి వద్దకు చేరుకొని రైతులు తమ పరిస్థితి విన్నవించారు. తక్షణమే స్పందించి డి39 సాగునీటి కాలువలో పేరుకపోయిన చెట్లను, రాళ్ళను మట్టిదిబ్బలను, తన సొంత ఖర్చులతో చేసి సహాయంతో తొలగిస్తున్నారు. అనంతరం రైతులకు జెసిబి ఖర్చుల నిమిత్తం రూ. 20వేలు తమ పని జరుగుతున్న ప్రదేశానికి వచ్చి తమ స్వయంగా రైతులకు అందించారు. దీంతో రైతులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట రైతుబంధు సమితి అధ్యక్షుడు ముత్తినేని శ్యాంసుందర్ రైతులు తదితరులున్నారు.

# ఘనంగా బూర నర్సయ్య గౌడ్ జన్మదిన వేడుకలు

కేతేపల్లి, మార్చి 2, (ప్రభాతవార్త):



రాచకొండ గోపిగౌడ్ ఆధ్వర్యంలో మాజీ యంపి సీనియర్ నాయకులు డా. బూర నర్సయ్యగౌడ్ జన్మదిన వేడుకలు కేతేపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు ఐతగోని అనిత, మాజీ మండల అధ్యక్షులు తాడోజు నర్సింహ్మా చారి, చెరుకు రోశయ్య, మండల ప్రధాన కార్యదర్శి బెజవాడ సతీష్, పిట్టల వెంకట్, కిసాన్ మోర్చా అధ్యక్షులు గద్దం వేణుగోపాల్ రెడ్డి, యువ మోర్చా అధ్యక్షులు జటంగి సైదులు, బూతు అధ్యక్షులు కోట్ల శంకర్, సీనియర్ నాయకులు గోపనబోయిన కృష్ణ, రాచకొండ శ్రీనివాస్, మాదగోని మురళిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ ధరలను తగ్గించాలని ఐద్వా ఆధ్వర్యంలో నిరసన

చిట్యాల, మార్చి 2 (ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించాలని ఐద్వా సభ్యురాలు జిట్ట సరోజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఐద్వా ఆధ ్వర్యంలో గ్యాస్ ధరలను తగ్గించాలని కట్టెల పొయ్యి, ఖాళీ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేశారు. పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరల వలన నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని, ఇప్పుడు గ్యాస్ సిలిండర్ రేట్లు పెంచడం వలన సామాన్యుడిపై అదనపు భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కందుల అనిత, బొడిగ పూలమ్మ, జిట్ట రమాదేవి, మనీషా, బొలుగురు యాదమ్మ, గుట్ట అండాలు, జనగాం పావని, మనీలా, యాదమ్మ, ప్రియాంక, లతా, గండమళ్ల ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.



# జీవితంలో అనునిత్యం ఉపయోగపడే రసాయన శాస్త్రం

నార్కట్‌పల్లి, మార్చి 2 ప్రభాతవార్త



రసాయశాస్త్ర ఫలాలు మన నిత్య జవితంలో విడదీయరాని అనుబంధం కలిగి ఉందని ఐఐసిటి డైరెక్టర్ డా॥డి.శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువరాం మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం రసాయన శాస్త్రం విభాగం మరియు ఎంఎస్ఎస్ లేబరేటరీస్ హైదరాబాద్ వారి సహకారంతో విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన రసాయన శాస్త్రంలో పరిశోధనలు రీతులు మరియు ఎదుర్కొంటున్న సవాళ్ళు అనే అంశంపై నిర్వహించిన ఒక్కరోజు జాతీయ స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయి మాట్లాడారు.ఐఐసిటి ప్రపంచస్థాయిలో అనేక పరిశోధనలకు కేంద్రంగా నిలిచి అనేక పేటెంట్లను కలిగి ఉండడం మనకు గర్వకారణమని ఆయన అన్నారు.ఆ సంస్థలో జరిగే పరిశోధనలు మరియు అక్కడ పరిశోధకులకు అందంఇచే సదుపాయాలను వివరించారు.ఆరోగ్యం , వ్యవసాయం, వాణిజ్యం, పారిశ్రామిక తదితర రంగాలతో పాటు నిత్యజీవితంలో అవసరమయ్యే విషయాలలో ఆర్గానిక్ మాలిక్యూల్ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి అందించే సేవలను వివరించారు.తెలంగాణ మహిళా విశ్వ విద్యాయలం ఆచార్య విద్యుల్లత డాకింగ్స్, బయోలాజికల్ మాలిక్యూల్, కంప్యూటర్ ఆధారిత డ్రగ్ రూపకల్పన వంటి అంశాలను, జెఎన్‌టియుహెచ్ ఆచార్య వెంకటరమణారెడ్డి పర్యావరణ హిత రసాయన శాస్త్ర అవసరాల్ని విద్యార్థులకు వివరించారు.పర్యావరణ హితంగా కొత్త పద్ధతుల్లోగా నేటి వరకు జరిగిన పరిశోధనలను ఆవిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు.కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఆర్.ఎస్.అన్నపూర్ణ బుట్టి, కార్యక్రమ కోఆర్డినేటర్ ఆచార్య వసంత, కన్వీనర్ డా॥వై.ప్రశాంతి,రసాయన శాస్త్ర విభాగాధిపతి డా॥దోమల రమేశ్,డా॥రూప, డా॥కళ్యాణి, డా॥జ్యోతి, డా॥చారి, శ్రీధర్,తిరుపతి,అమరేందర్ తదితర అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వామి వారి కళ్యాణంలో జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి, మార్చి 2 ప్రభాతవార్త



మండలంలోని బాజకుంట గ్రామంలో నిర్వహించిన శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవ కార్యక్రమానికి జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు చిరుమిర్త లింగయ్యలు ముఖ్య అతిథులుగా హాజరయి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, నార్కట్‌పల్లి పిఎసిఎస్ చైర్మన్ మధుసుధన్ రెడ్డి, అక్కెనపల్లి ఎంపిటిసి సావిత్రి కుమారస్వామి, స్థానిక సర్పంచ్ సరిత రవీందర్ రెడ్డి, ఆలయ చైర్మన్ వంగాల యుగేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాలకు సీట్లు కేటాయించాలి

నార్కట్‌పల్లి, మార్చి 2 ప్రభాతవార్త



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాలకు అధిక మొత్తంలో సీట్లు కేటాయించాలని బిజెపి స్టేట్ ప్రెసిడెంట్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్‌ను బిసి విద్యార్థి సంఘం నాయకులు పల్లగొర్ల మోదీరాందేవ్, భాస్కర్ ప్రజాపతిలు కోరారు.గురువారం ఆయననను కలిసి శాఉలవాలతో ఘనంగా సన్మానించి వారితో మాట్లాడారు.రానున్న పార్లమెంటు సభలలో బిసిలకు 50 శాతం రిజర్వేషన్ పై కుల గణనపై మాట్లాడాలని కోరారు.ఈ సమావేశంలో బిసి విద్యార్థి సంఘం నాయకులు రఘుపతి, వీరేశ్, వెంకటేశ్, సంతోష్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

నార్కట్‌పల్లి, మార్చి 2 ప్రభాతవార్త

మహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ , నకిరేకల్ నియోజకవర్గం ఇంచార్జ్ మేడి ప్రియదర్శినిలపై అనుచిత వ్యాఖ్యలను మానుకోవాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చెర్కుపల్లి శాంతి కుమార్ హితవు పలికారు.రామన్నపేట మాజి వైస్ ఎంపిపి బద్దుల ఉమా రమేశ్ ,లింగయ్యలు ఆర్ఎస్పీ మరియు ప్రియదర్శినీలను విమర్శించడాన్ని ఆయన ఖండించారు.

## పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం

నార్కట్‌పల్లి, మార్చి 2 ప్రభాతవార్త




తమ స్నేహితునికి అండగా ఉండి ఆర్థికంగా చేయూతనిచ్చారు పూర్వవిద్యార్థులు.వివరాలలోకి వెళ్ళగా నార్కట్‌పల్లి గ్రామానికి చెందిన ఎలక్ట్రీషన్ బత్తిని రవి తన విధి నిర్వహణలో భాగంగా యాంకర్ బోల్ట్‌ను వేస్తూ కిందపడడంతో వెన్నెముక విరిగి ఆస్పత్రిపాలయ్యాని తెలుసుకున్న రవి తోటి విద్యార్థులు 1999-2000 సంవత్సరంలో నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ పాఠశాల పూర్వ విద్యార్థులు అతనికి ఆపరేషన్‌కు దాదాపు రూ.1,10,000/- కావలిసియుండగా వారు రూ.35,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని రవి కుటుంబ సభ్యులకు అందజేశారు.వారికి భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని తెలిపారు.కార్యక్రమంలో పసునూరి వెంకటేశ్వర్లు, రామకృష్ణ, లింగస్వామి, జానయ్య,సతీష్, యుగంధర్ రెడ్డి, సైదులు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడలపై పట్టు సాధించాలి


నార్కట్‌పల్లి, మార్చి 2 ప్రభాతవార్త



యువత చదువుతో పాటు క్రీడలపై కూడా పట్టు సాధించాలని, స్పోర్ట్స్ కోటాలో మంచి కాలేజీలలో సట్లు పొందడమే కాకుండా ఉద్యోగావకాశాలు కూడా ఉంటాయని యువజన నాయకులు బింగి మహేశ్ యువతను కోరారు.గురువారం మండలంలోని తొండల్‌వాయి గ్రామంలోని యువతకు తన సొంత ఖర్చుతో గ్రౌండ్ క్లీన్ చేయించి వాలీబాల్ కిట్‌ని అందజేశారు.కార్యక్రమంలో చింత శివశంకర్, మేడి రమేశ్, చింత సతీష్, చింత మహేశ్ గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవ ఉత్సవాలు

నార్కట్‌పల్లి, మార్చి 2 ప్రభాతవార్త



జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవ వేడుకలను అన్ని పాఠశాలల్లో కూడా ఘనంగా జరుపుకున్నారు.విద్యార్థుల్లో సైన్స్‌పట్ల మక్కువను పెంచుతూ వింతలు విశేషాలను కనుక్కోవటం వాటిని తామే స్వయంగా ప్రయోగం చేయడంలో విద్యార్థినీ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.జిల్లా కేంద్రంలోని చర్లపల్లిలోని ఓక్ ట్రీ స్కూల్‌లో నేషనల సైన్స్‌డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.డా॥సి.వి.రామన్ యొక్క ప్రయోగాలు, విజయాలను విద్యార్థులకు వివరించి ఈ రోజు యొక్క విశిష్టతను వారికి వివరించారు ఉపాధ్యాయులు.ఉత్సవాలలో బాగంగా ఏర్పాటు చేసిన సైన్స్ ఫేర్‌ను పాఠశాల చైర్మన్ నరేందర్ రెడ్డి,డైరెక్టర్ మంగారెడ్డిలు ప్రారంభించారు.ప్రైమరీ తరగతులనుండి హైస్కూల్ వరకు విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని వారు తమ ప్రయోగాలను, అమ విజ్ఞానాన్ని ప్రదర్శించారు.విద్యార్థులు తయారు చేసిన నమూనాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి.తమకు తెలిసిన విషయాలను ప్రదర్శించడంతో పాటు తెలీని ఎన్నో విషయాలను నేర్చుకున్నామని విద్యార్థులు ఈ సందర్భంగా తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.పుస్తకాల చదువుతో పాటు సామాజిక జ్ఞానాన్ని కూడా అందించి వారిలో ఆలోచనా శక్తిని పెంపొందించడంతో పాటు కొత్తవి కనుగొనేలా విద్యార్థులను తయారు చేస్తున్నామని ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వయం కృషితో ముందుకు సాగాలి

నార్కట్‌పల్లి, మార్చి 2 ప్రభాతవార్త



స్వయం కృషితో ఆర్థికంగా ముందుకు సాగాలని, కేవలం ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా స్వయంఉపాధికి ప్రభుత్వం కల్పించే అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య లు అన్నారు.గురువారం మండల కేంద్రంలోని నూతన లారీ అసోసియేషన్ భవనాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు.భవనం ప్రారంభోత్సవానికి విచ్చేసిన నాయకులను అసోసియేషన్ తరఫున సన్మానించారు.కార్యక్రమంలో మాజి శాసన సభ్యులు వేముల వీరేశం,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య, సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మాచిరెడ్డి రాజే ందర్ రెడ్డి,కార్యదర్శి ఎస్‌కె.చాంద్ బాషా,కోశాధికారి వేముల భూపాల్, జిల్లా అధ్యక్షుడు గుండు నర్సింహ్మా గౌడ్,మండల అధ్యక్షుడు సోమ యేగేందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు పాశం సూరారెడ్డి, సామ కొండల్ రెడ్డి,కార్యదర్శి పన్నాల నరేందర్ రెడ్డి, పైళ్ళ నర్సిరెడ్డి ,ఉపాధ్యక్షుడు పజ్జూరి సోమిరెడ్డి, పాశం వెంకట్ రెడ్డి,జానకి రాములు,శ్రీను, సైదులు,ప్రవీణ్ రెడ్డి, అనిల్ రెడ్డి మరియు నాయకులు, లారీల ఓనర్లు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వరుని కళ్యాణోత్సవంలో మాజీ ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి, మార్చి 2 ప్రభాతవార్త



మండలంలోని బాజకుంట గ్రామంలోని శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సరిత రవీందర్ రెడ్డి , ఆల య చైర్మన్ వంగాల యుగేందర్ రెడ్డి, స్థానిక నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు బహిరంగ వేలం

నార్కట్‌పల్లి, మార్చి 2 ప్రభాతవార్త

తెలంగాణ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం చెర్వుగట్టు గ్రామంలో గట్టు క్రింద ఈ నెల 17 నుండి సంవత్సర కాలంపాటు టెంకాయలను అమ్ముకునేందుకు గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించనున్నట్లు గ్రామ పంచాయితీ కార్యదర్శి కిరణ్, స్థానిక సర్పంచ్ మల్ల బాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రజలకు మంచి వైద్యం అందించాలి

చింతపల్లి,మార్చి2,(ప్రభాతవార్త):



కంటివెలుగు శిబిరానికి వచ్చే ప్రజలకు మంచి వైద్యాన్ని అందించాలని గోడకొండ్ల గ్రామపంచాయితీ 14వ వార్డు మెంబర్ యండి.రఫియా ఖలీల్ అన్నారు.గురువారం గోడుకొండ్ల గ్రామ పంచాయితీలో ఏర్పాటుచేసిన కంటివెలుగు శిబిరాన్ని ఆయన సందర్శించారు. కంటినమస్యతో బాధపడుతూ వచ్చివారికి సహకరించి మంచి వైద్యాన్ని అందించాలని వైద్యసిబ్బందిని కోరారు.ప్రజలు కంటివెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని,కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు.అవసరమైనవారికి ఉచితంగా కంటి అద్దాలు, మందులను అందిస్తారని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన క్యాంపు అధికారులకు భోజన సదుపాయాన్ని కల్పించారు.వారివెంట మాల్‌ప్రాథమిక ఆరోగ్య అధికారి వంశి కృష్ణ ,హెచ్ ఈవో వెంకటచారి,ఆప్తోమెట్రిస్ట్ సరిత,డిఈఒ సాజిద, ఏఎన్ఎంలు ,ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది యాదయ్య, పాల్గొన్నారు.

## అన్నప్రాసన ,అక్షరాభ్యాస వేడుకలు

చింతపల్లి,మార్చి2,(ప్రభాతవార్త):



అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి చేయాలని సూపర్వైజర్ అంజమ్మ అన్నారు. గురువారం చింతపల్లి మండలం ఘడియ గౌరారం అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు అక్షరాభ్యాసం, సుపోషన్ దివాస్, అన్నప్రాసన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ కె.లక్ష్మి, జి.వెంకటమ్మ, వి.వీణ, అంగన్వాడీ ఆయాలు, పద్మ, ప్రేమలత, ప్రసన్న, ఆశావర్కర్ అస్మా, తల్లులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి రామలింగేశ్వరస్వామి జాతర

చండూరు రూరల్,మార్చి2,(ప్రభాతవార్త):



మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో నేటినుండి రామలింగేశ్వరస్వామి జాతర జరుగనుంది.ఈ నెల 3 శుక్రవారం నుండి ఈ నెల 10వ తేదీవరకు జాతర ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. 5వ తేదీ సోమవారం స్వామివారి కళ్యాణం ,9 గురువారం రథోత్సవం, 10 శుక్రవారం అగ్నిగుండాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి చైర్మన్ గజ్జల కృష్ణారెడ్డి తెలిపారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.ఈ సందర్భంగా జాతర వాల్ పోస్టర్ను విడుదల చేశారు.

## శ్రీ చైతన్య కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

మర్రిగూడ, మార్చి 2 (ప్రభాతవార్త)

ఇంటర్ విద్యార్థి సాత్విక్ ఆత్మహత్యకు కారణమైన శ్రీ చైతన్య కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మండల ఎఐఎస్ఎఫ్ కార్యదర్శి ఇస్కిళ్ల మహేందర్ డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి కళాశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాకేష్, భరత్, శివ తదితరులు ఉన్నారు.

## దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - ఎస్ఐ కొండల్‌రెడ్డి

గరిడేపల్లి మార్చి 2 (ప్రభాతవార్త)



దొంగతనాలపై మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ కొండల్‌రెడ్డి సూచించారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలు కొన్ని సూచనలు తప్పకుండాపాటించి తమకు సహకరించాలని కోరారు. గుర్తు తెలియని వ్యక్తులు గ్రామాలలో అనుమానాస్పందంగా సంచరిస్తే వెంటనే 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో బైక్‌లపై వచ్చి పొలాల వద్ద, ఒంటరిగా ఉన్న మహిళల వద్దకు వచ్చి ఏదైనా వివరాలు అడిగినా, పశువులు కనపడ్డాయా అనే నెపంతో తిరిగే వారిపై అనుమానం ఉన్న వారిపై కన్నేసి ఉంచాలని, మీ పరిసరాలు గమనించి దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి తలుపులు తడితే ఆ వచ్చినవారు ఎవరనే విషయ తెలుసుకోకుండా తలుపులు తీయవద్దని సూచించారు. విలువైన ఆభరణాలను, డబ్బును బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవాలని సూచించారు. మీరు తీసుకునే చిన్న చిన్న జాగ్రత్తలే మీకు రక్షణగా నిలుస్తాయని, నిత్యం సిబ్బందితోకలిసి గ్రామాలలో నేర నియంత్రణకు తమ వంతు కృషి చేస్తున్నామని, ప్రజలు కూడా తమ వంతుగా పోలీస్‌సిబ్బందికి సహకరించాలని ఎస్ఐ కోరారు.

## పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి

మేళ్ళచెరువు మార్చి 2 (ప్రభాతవార్త)




మండలకేంద్రమైన మేళ్ళచెరువులో గురువారం మండల సిపిఎం శాఖ ఆధ్వర్యంలో పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ప్రధాన రహదారిపై నిరసనలు,ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. గ్యాస్ ధరలను తగ్గించాలని నినా దాలిచ్చారు. ఈ కార్యక్రమాలలో మండల కార్యదర్శి వట్టేపు సైదులు, కందుల సుందరమౌళీశ్వరరెడ్డి, సలీం, నారాయణరెడ్డి, మదార్, లచ్చయ్య, సైదులు, సాంబయ్య, శ్రీను, సామేల్‌తోపాటు అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డిపై దాడికి పాల్పడటం హేయమైన చర్య

రామన్నపేట, మార్చి3 (ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై నిలదీస్తున్న రేవంత్‌రెడ్డిపై దాడికి పాల్పడటం హేయమైన చర్యని ప్రజాస్వామ్యంలో మాట్లాడే హక్కు ఎవరికైనా ఉంటుందని మాజీ ఎం.పి.టీ.సి సాల్వేరు అశోక్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎం.డి జమీరుద్దీన్‌లు స్పష్టం చేశారు. గురువారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ హాత్ సే హాత్ జోడోయాత్రలో రేవంత్‌రెడ్డి వెంట సింగరేణి ప్రజలు, యువత ముందుండి నడిపిస్తున్నారని, ప్రజల్లో ఆయనకు లభిస్తున్న విశేష ఆదరణను చూసి ఓర్వలేకనే కే.సీ.ఆర్, కే.టీ.ఆర్‌లే ఈదాడిని చేయించారని వారు ఆరోపించారు. ఈ దాడిని ప్రజాస్వామ్యంలో ప్రతీ ఒక్కరూ ఖండించాలని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహ్మద్ ఎజాస్, గురుకు శివ, మహ్మద్ మహబూబ్‌అలీ, మహ్మద్ జాని, సంగిశెట్టి బాబు, అయ్యాడపు నర్సిరెడ్డి, మహ్మద్ జానీభాయ్, గుండాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ ధరలపెంపుపై నేడు నిరసన

నేరేడుచర్లటౌన్ మార్చి 2 (ప్రభాతవార్త)

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలపై ఈనెల 3న ఉదయం 10 గంటలకు నేరేడుచర్లలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఖాళీ గ్యాస్ సిలిండర్లతో నిరసన ప్రదర్శన చేయనున్నట్లు పట్టణ, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు చల్లా శ్రీలతారెడ్డి, అరిబండి సురేష్‌బాబులు గురువారం తెలిపారు. ఈ నిరసన ప్రదర్శనలో హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి హాజరవుతారని, ఎంపిపి, జడ్‌పిటిసి, మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, సహకార సంఘ చైర్మన్లు, ఎంపిటిసిలు, గ్రామ పార్టీ, మహిళ అధ్యక్షులు, మండల కమిటి సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, వార్డుమెంబర్లు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు.

## కొత్తగూడెంవాసి చెరుపల్లి కవితకు డాక్టరేట్



గరిడేపల్లి మార్చి 2 (ప్రభాతవార్త)

గరిడేపల్లి మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన డాక్టర్ ఈసారపు సైదులుగౌడ్ సతీమణి చెరుపల్లి కవితకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. చరిత్ర, సంస్కృతి, పురావస్తుశాస్త్రపీఠం, శ్రీశైలం ప్రాంగణంలో విశ్రాంత ఆచార్యులు పెద్దారెడ్డి చిన్నారెడ్డి పర్యవేక్షణలో తెలంగాణ సాయుధ పోరాటంలో ఆరుట్ల దంపతుల పాత్ర, ఒక పరిశీలన అనే అంశంపై చేసిన పరిశోధనకు డాక్టరేట్ ప్రకటించింది. కవిత ప్రస్తుతం మహబూబనగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలోని డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీకళాశాల చరిత్రశాఖలో సహాయ ఆచార్యులుగా పని చేస్తున్నారు. చిట్యాలలోని అరవింద పాఠశాలలో పాఠశాల విద్యను, రవి జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్య, రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ విద్య, పిజిలో చరిత్ర ఉస్మానియా ఆర్ట్స్‌కళాశాలలో,శ్రీ నిధి కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ బిఈడి విద్యను అభ్యసించారు. ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ సమావేశాలలో దక్షిణభారత చరిత్ర సమావేశాలలో, ఆంధ్రప్రదేశ్ చరిత్ర కాంగ్రెస్ సమావేశాలలో, తెలంగాణ హిస్టరీ కాంగ్రెస్ సమావేశాల లో పలుపరిశోధన పత్రం సమర్పించారు.తన డాక్టరేట్ సాధనకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## అంబరాన్నంటిన బిజెపి సంబరాలు



గరిడేపల్లి మార్చి 2 (ప్రభాతవార్త)

భారతీయ జనతాపార్టీ ఈశాన్య రాష్ట్రాలైన త్రిపుర, మేఘాలయలో విజయం సాధించడం పట్ల గురువారం గరిడేపల్లిలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గురువారం బాణసంచా కాల్చి విజయోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు నర్సింగ్ అంజయ్య, ప్రధాన కార్యదర్శులు జ నిగల శ్రీనివాస్, ఎడవెల్లి సాగర్‌రెడ్డి, మత్స్యశాఖ వైస్ చైర్మన్ షేక్ మీరా, పాతకోటి సైదిరెడ్డి, మన్నెం మట్టారెడ్డి, ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, కవిత, పెండెం పూర్ణచందర్, బెల్లంకొండ ఉపేందర్, మండవ సత్యం తది తరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆగ్రహజ్వాలల్లో కాలిబూడిదయ్యేది బిజెపినే

## . జెడ్పిటిసి ప్రవీణ వెంకట్‌రెడ్డి

చింతపల్లి,మార్చి 2,ప్రభాతవార్త:

వంట గ్యాస్ ధర మరోసారి పెంచి పేద మధ్యతరగతి ప్రజల నడ్డివిరుస్తూ ప్రధాని మోది ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని నల్లగొండ స్టాండింగ్ కమిటి చైర్మన్,చింతపల్లి జెడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి అన్నారు. కేంద్ర బిజెపి పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా ఖాళి సిలిండర్‌లతో గురువారం మండల తహసీల్దార్ కార్యాలయం ముందు మహిళలతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నింగిని తాకుతున్న గ్యాస్ ధరల మంటల్లో చివరికి కాలి బూడిదయ్యేది బిజెపి పార్టీయేనిని అన్నారు.ప్రజల ఆగ్రహజ్వాలకు బలికాకతప్పదని,బిజెపిని ఇంటికి పంపించే రోజులు తగ్గరపడ్డయని అన్నారు.వంట గ్యాస్ ధరలు పెంచుతూ గత 8ఏండ్లుగా ప్రజలను హింబించి లక్షల కోట్ల రూపాయలను దోచుకుంటున్నారని అన్నారు. అన్ని వస్తువుల ధరలు పెరిగి ప్రజల జీవనం అస్తవ్యస్తంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రటన మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గునెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్యసాగర్‌రావు మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గోపిడి కృష్ణారెడ్డి,బిఆర్ఎస్ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,మైనార్టీ అధ్యక్షులుచాంద్‌పాషా, రైతు విభాగం మండలఅధ్యక్షులు మర్రు రామారావు, విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆరెకంటి మురళి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేశగోని రవీందర్, కుంభం శ్రీశైలం గౌడ్,నాదిరి రమేష్, బాదేపల్లి నీరంజన్ పులయాదయ్య, ముస్లీం మైనార్టీ జిల్లా నాయకులు ఎండి ఖాలేద్, ఆలంపల్లి వెంకటయ్య,దండేకాటికార్ మోహన్, కేతావత్ జగన్‌నాయక్, నక్కమోని పరమేష్, మోర శ్రీశైలంగడ్డం శేఖర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ధరలు పెంచడమేనా బిజెపి భరోసాఅంటే

.చండూరు రూరల్,మార్చి 2,ప్రభాతవార్త:

విమానాల చమురు ధరలు తగ్గించి గ్యాస్ ధరలు పెంచడమేనా బిజెపి భరోసాఅంటే అని సిపిఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్‌కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.మోడి ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని సిపిఐ కార్యాలయంలో విడుదల చేసిన ప్రకటనలో కోరారు. అధికారంలోకి వస్తే ధరలు తగ్గిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీమరిచారని, సంపన్నులు ప్రయాణించే విమాన చమురుధరలు తగ్గించుకుండా,ప్రజల నిత్యావసర వస్తువుల ధరలు పెంచడం ప్రజలను మోసం చేయడమే అన్నారు. పేద ప్రజలు వాడే ప్రతి వస్తువుపై పన్నులు పెంచి కార్పోరేట్‌సంస్థలకు వత్తాసు పలుకుతూ ,ప్రజలను గోస పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడి విధానాలు ప్రజలకు నష్ట కలిగించేవే అని అన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెని ఓడించడానికి సిపిఐ కార్యకర్తలు నడుం భిగించాలని అన్నారు.ఇప్పటికైనా చమురు ధరలు తగ్గించకుంటే బిజెపి మోడి ప్రభుత్వం ప్రజల ముందు దోషిగా నిలబడే రోజు వస్తుందని,వచ్చే ఎన్నికల్లో ఓడిపోక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా ఏఐటియుసి ధ్యక్షుడు దోటి వెంకన్న, సిపిఐ నాయకులు బండమీది వెంకన్న, జెల్ల శ్రీను, దోటి యాదయ్య, దోమలు శ్రీను, భూతరాజు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కుటుంబానికి అండగా నిలిచిన తోపుచర్ల స్నేహితులు

## -రూ.33500 ఆర్థిక సహాయం

మాడ్గులపల్లి, మార్చి 2 ప్రభాతవార్త:

మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామానికి చెందిన బొప్పని అంబేద్కర్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. అంబేద్కర్ మృతితో నిరాశ్రయులైన అతని తల్లితో పాటు ఆమెపై ఆధారపడి ఉన్న ఉంటున్న మేనకోడలు అండగా ఉండి ఆదుకోవాలనే కృతనిశ్చయంతో అతని స్నేహితులు గ్రామానికి చెందిన మీసాల నాగేందర్, డా.ఎర్రెడ్ల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు గ్రామపంచాయతీ వాట్సప్ గ్రూపులో అంబేద్కర్ కుటుంబానికి అండగా ఉండి ఆదుకుదాం. అనే సమాచారానికి స్పందించి అందించిన ఆర్థిక సహాయం రూ.33,500, బియ్యం గురువారం గ్రామపంచాయతీ సర్పంచ్ మంగ యాదగిరి సమక్షంలో మృతుని తల్లి బొప్పని రజితకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతమల్ల ఆనంద్‌కుమార్, గమిని నిరంజన్, బొప్పని లక్ష్మయ్య, శ్రీనివాస్, కసిరెడ్డి భిక్షంరెడ్డి, పగిళ్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఐకెపి వివోఏల సమస్యలు పరిష్కరించాలి



మాడ్గులపల్లి, మార్చి 2 ప్రభాతవార్త:

మండలంలోని గ్రామ సమాఖ్యల ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఐకెపి వివోఏల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఐకెపి వివోఏ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షురాలు జిల్లా పుష్పలత ఆధ్వర్యంలో గురువారం ఎంపిడిఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా పేద మహిళ కుటుంబాల కోసం ప్రతి గడప తిరిగి రాష్ట్రంలోని కోట్ల మంది మహిళల ఆర్థిక సామాజిక మనుగడకు జీవం పోసిన వివోకెలు వివోఏ నిర్వహణలో కీలకపాత్ర పోషిస్తున్నామన్నారు. కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాడ్గులపల్లి మండలాధ్యక్షురాలు జిల్లా పుష్పలత, సైదమ్మ, దానేలు, సైదమ్మ, కవిత, రేణుక, సోమయ్య, సంతోషి, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

చిట్యాల రూరల్, మార్చి 2 ప్రభాతవార్త

సీఎం కెసిఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మండలంలోని పిట్టంపల్లి గ్రామానికి చెందిన మేడి వెంకటేష్, మహేష్, పరమేష్, నితిన్, ముత్యాలుతో పాటు పలువురు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు గురువారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈసం బాబు, ఎంపిటిసి దేవరపల్లి సత్తిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు బండారు ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మెట్టు కిరణ్‌కుమార్, వార్డు సభ్యులు మేడి రాజకుమార్, మండల యూత్ అధ్యక్షుడు తుమ్మల నాగరాజురెడ్డి, నాయకులు కొమిరెల్లి మోహన్‌రెడ్డి, బండారు మధుసూదన్‌రెడ్డి, సింగిరెడ్డి గోపిరెడ్డి, నర్సి రెడ్డి, సిద్దగోని ఉపేందర్, రుద్రారపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కెటిఆర్‌కు ధన్యవాదాలు తెలిపిన నాగిళ్ల శంకర్

చండూరు రూరల్,మార్చి2,ప్రభాతవార్త:



మునుగోడు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తున్న మంత్రి కెటిఆర్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నామని చాకలి ఐలమ్మ సంఘం ఫౌండర్,రచయిత నాగిళ్ల శంకర్ అన్నారు.1 41మున్సి పాలిటీలలో రూ.282 కోట్లతో మోడ్రన్ దోబీఘాట్ల నిర్మాణానికి మంత్రి కెటిఆర్ ఉత్తర్వులు జారి చేశారని ఇందుకు ఆయనకు ధన్యవాదాలు తెలు పుతున్నామన్నారు. మునుగోడు ఎన్నికల్లో ఇచ్చిన హామిలను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింపజేయడం ఆనందంగాఉందని, మునుగోడు ఎన్నికల్లో రజకులు బిఆర్ఎస్‌కు అండగా నిలిచారని,ఇక ముందు ఎన్నికల్లో కూడా రజక సమాజం తమ మద్దతు తెలుపుతుందని తెలిపారు.నిరుపేద రజకులకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని కోరారు. రాబోయే ఎన్నికలో దమాషా ప్రకారం గ్రామ పంచాయితీ నుండి అసెంబ్లీ వరకు సీట్లు కేటాయించాలని , వివిద నామినేటెడ్ పోస్టుల్లో స్థానం కల్పించాలని, దోబిలపై దాడులు జరుగకుండా రక్షణ కల్పించాలని,ప్రభుత్వ రంగ సంస్థలలో దోబిలకు కేటాయించిన పోస్టులను భర్తీ చేయాలని శంకర్ కోరారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

చిట్యాల, మార్చి 2 ప్రభాతవార్త

మున్సిపల్ పరిధిలోని 2వ వార్డులో ఆగు అంజయ్య అనారోగ్యంతో మృతి చెందారు. మున్సిపల్ చైర్మన్‌కోమటిరెడ్డిచిన్న వెంకటరెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, బిఆర్ఎస్ నాయకులు జిట్ట బొందయ్య, దాసరి నరసింహ, రుద్రవరం యాదయ్య, చిత్రగంటి ప్రవీణ్, కోనేటి ఎల్లయ్య, వరకాంత నరేందర్‌రెడ్డి, జిట్టా చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన అఖిలపక్షం నేతలు

మునుగోడు, మార్చి 2 ప్రభాతవార్త



కిష్టాపురం ఫార్మా కంపెనీ అనుమతులు రద్దు చేసేలా ప్రత్యేక చొరవ చూపాలని, అఖిలపక్షం చేపడుతున్న ఉద్యమానికి సహకరించాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి గురువారం అఖిలపక్షం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. త్వరలోనే సమస్యను ప్రభుత ్వం దృష్టికి తీసుకెళ్తానని, ఫార్మా అనుమతులు రద్దు చేసేంత వరకు మీతోటే ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, ఎంపిపి కర్నాటి స్వామి యాదవ్, చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జాజుల అంజయ్యగౌడ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మిర్యాల వెంకటేశ్వర్లు, కమిటీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమీషనర్‌గా ఖాజా మొయినుద్దీన్

చండూరు, మార్చి 2 ప్రభాతవార్త

చండూరు మున్సిపల్ కమీషనర్‌గా ఖాజా మొయినుద్దీన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంచార్జి మున్సిపల్ కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రభాకర్ ఖాజామొయినుద్దీన్‌కు బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా కమీషనర్ ఖాజామొయినుద్దీన్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా జల్‌పల్లి మున్సిపాలిటీ కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్న తాను బదిలీపై చండూరుకు విచ్చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ సిబ్బంది నూతన కమీషనర్‌ను ఘనంగా సన్మానించారు.

## ఈ నెల 12న ఉత్తమ మహిళా విశిష్ట సేవా పురస్కారాలు

నల్లగొండ టౌన్, మార్చి 2 ప్రభాతవార్త

విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన పట్టణంలోని విశ్వబ్రాహ్మణ విద్యార్థి వసతి గృహం నందు ఈ నెల 12వ తేదీన ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని విశ్వబ్రాహ్మణ ఉత్తమ మహిళా విశ్వ సేవా పురస్కారాల ప్రధానోత్సవం నిర్వహిస్తున్నట్లు విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసోజు శ్రీనివాస్ తెలిపారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ ఆధ్వర్యంలో గత 13 సంవత్సరాల నుండి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన మహిళా అభ్యర్థులు ఎవరైనా ఈ నెల 5వ తేదీలోగా తాము సాధించిన ప్రతిభ అంశాలతో సేవా సంస్థలో ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి సోము, గౌరవ అధ్యక్షులు కొండోజు కృష్ణచారి, ఆర్థిక కార్యదర్శి పర్వతం నరేంద్రబాబు, ఉపాధ్యక్షుడు శ్రీపాద కృష్ణమాచారి, దాసోజు బ్రహ్మాచారి, నాయకులు దాసోజు యాదగిరిచారి, వెంకటాచారి, భీష్మచారి, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## మారిన పోలీస్ అధికారుల నెంబర్లు

నల్లగొండ టౌన్, మార్చి 2 ప్రభాతవార్త



నల్లగొండ జిల్లా పోలీస్ శాఖలో పనిచేస్తున్న అధికారుల ఫోన్ నెంబర్లు మార్చడం జరిగిందని జిల్లా ఎస్పీ కె. అపూర్వరావు తెలిపారు. గతంలో పోలీస్ అధికారుల వద్ద ఉన్న అధికారక ఫోన్ నెంబర్లు పనిచేయని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. నూతనంగా కేటాయించిన ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. జిల్లా ఎస్పీ నెంబర్ 8712670200, అడిషనల్ ఎస్పీ 87126 70201, అడిషనల్ ఎస్పీ ఆపరేషన్ 87126 70202, ఎస్‌బి డిఎస్పీ 87126 701204, నల్లగొండ డిఎస్పీ 87126 70205లను సంప్రదించాలన్నారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

దేవరకొండ,మార్చి2,ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం అడ్డు అదుపులేకుండా పెంచుతున్న ధరలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని జెడ్‌పిటిసి మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం దేవరకొండ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో వంట గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ సురేష్‌గౌడ్ మాట్లాడుతూ సామాన్యుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని ,కేంద్రం ఇష్టానుసారంగా పెంచే ధరలకు వ్యతిరేంకంగా ఆంధోళన కార్యక్రమాలు చేపట్టాలని,ప్రజలు చైతన్యంతం కావాలని అన్నారు.పెరిగిన గ్యాస్ ధరలకు మహిళలు తిరుగుబాటు చేశారు.కేంద్ర ప్రభుత్వ విధానాలపై ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన పిలుపుమేరకు నారీలోకం పెద్ద ఎత్తున స్పందించింది.ప్రధాని మోడి డౌన్,డౌన్ ,కేంద్ర ప్రభుత్వ విధానాలు నశించాలంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, ఎంపిపి నల్లగసు జాన్ యాదవ్,వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పున్న వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ రహత్ అలీ, సర్పంచులు మునికుంట్ల విద్యావతి వెంకట్‌రెడ్డి, రమావత్ పద్మతులచ్య ,ఎన్నిమల్ల నిర్మల, కౌన్సిలర్లు పొన్నబోయిన భూదేవిసైదులు, తస్కిన్ సుల్తానా, పట్టణ మహిళ విభాగం అధ్యక్షురాలు విజయలక్ష్మి, వాడిత్య దేవేందర్, నేనావత్ శ్రీను, చిత్రం ప్రదీప్, బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, బిఆర్ఎస్వీ రాష్ట్ర దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, పొట్ల మధు, జెల్ల రేణు గౌడ్, ద్రాసు నాయక్, గుండాల వెంకట్, మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపి బూరకు శుభాకాంక్షలు తెలిపిన బిఎన్‌వైఎస్ సభ్యులు

చిట్యాల రూరల్, మార్చి 2 ప్రభాతవార్త

భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు, బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ 63వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని చిట్యాల మండలానికి చెందిన బూర నర్సయ్యగౌడ్ యువసేన వ్యవస్థాపక సభ్యులు, ఉద్యమ నాయకులు బొడిగె అంజయ్యగౌడ్, ఉయ్యాల ప్రశాంత్ గౌడ్‌లు హైద్రాబాద్‌లోని బూర నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి గజమాలతో సత్కరించారు. పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎంపి బూర ఉన్నత పదవులు అధిరోహించాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బూర యువసేన సభ్యులు మహ్మద్ జావేద్, అంతటి నరేష్‌గౌడ్, సుదగాని ఉదయ్‌కిరణ్, శివ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 4న వేలం

నల్లగొండ టౌన్,

ఈ నెల 4న జిల్లా పోలీస్ కార్యాలయంలోని వివిధ రకాల పాత టెంట్లు, ఐటి విభాగానికి చెందిన కంప్యూటర్లు, ఫర్నిచర్ వేలం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ కె. అపూర్వరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలంలో వివిధ రకాల పాత టెంట్లు, ఐరన్ లీడింగ్ చెయిన్‌లు, కార్పెట్లు, హెల్మెట్‌లు, ఐటి విభాగానికి చెందిన ఫర్నిచర్, కంప్యూటర్లు, ప్రింటర్లు తదితర విడి విభాగాలు వేలం వేయనున్నారని వేలం పాల్గొనే వారు వేలంలో పాల్గొనాలన్నారు.

## దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత



చిట్యాల రూరల్, మార్చి 2 ప్రభాతవార్త

దైవచింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని తిరుమలనాథ స్వామి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో నిర్వహిస్తున్న తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో ఆయన హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితులు వేద ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం జరిగిన రథోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో మంచి ఆరోగ్యంతో ఉండేలా దేవుని ఆశీస్సులు సదా ఉండాలని కోరుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. అంతకకు ముందుగా గ్రామానికి చేరుకున్న ఆయనకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు గజమాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన బైక్ ర్యాలీతో నేరుగా ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, సింగిల్‌విండో మాజీ చైర్మన్ నర్రా మోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు అంతటి వెంకటేష్, జనగాం రవీందర్‌గౌడ్, అద్దెల నర్సిరెడ్డి, చెరువుగట్టు ఆలయ మాజీ చైర్మన్ నల్ల వెంకన్న, మాజీ ఎంపిటిసి ఎద్దులపూరి కృష్ణ, నాయకులు అద్దెల లింగారెడ్డి, బట్టు అయిలేష్, నీలకంఠం నరేష్, పృధ్వీ, మెట్టు నర్సింహ, బండారు సాయికుమార్, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎంపి బూర జన్మదిన వేడుకలు

చిట్యాల రూరల్, మార్చి 2 ప్రభాతవార్త

బిజెపి రాష్ట్ర నాయకులు, ప్రముఖ వైద్యులు, భువనగిరి మాజీ ఎంపి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ జన్మదిన వేడుకలను గురువారం మండలంలోని ఉరుమడ్ల గ్రామంలోని బాలుర వసతి గృహంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్దుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని విద్యార్థులకు ఆయన పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ ఎంపి నర్సయ్యగౌడ్ నిండు నూరేళ్లు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని, రాజకీయాల్లో మరెన్నో ఉన్నత పదవులు పొంది వైద్యునిగా, రాజకీయ నేతగా పేద ప్రజలకు సేవలందించాలని అందుకు సకల దేవతల ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. అనంతరం హైద్రాబాద్‌లో జరిగిన వేడుకల్లో బూర నర్సయ్యగౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉయ్యాల లింగస్వామిగౌడ్, పాలకూరి వెంకన్నగౌడ్, బూత్ కమిటీ అధ్యక్షుడు ఈదుల పవన్, చింతకాయల రాము, కొండ మహేష్, సుంకరి మల్లేష్‌గౌడ్, గుంటూరు పవన్, రావుల దినేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

మాడ్గులపల్లి, మార్చి 2 ప్రభాతవార్త:

ఇంటిలో ప్రిజ్ డోర్ తీస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌కు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం మాడ్గులపల్లి మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మాడ్గులపల్లి మండలం ఆగామోత్కూర్ గ్రామానికి చెందిన కోల రాములు(62) అనే వ్యక్తి బుధవారం సాయంత్రం తన ఇంటిలోని ఫ్రిడ్జ్ తీస్తుండగా డోర్‌కు కరెంట్ పాసై కరెంట్ షాక్‌కు గురైయ్యాడు. చికిత్స నిమిత్తం హుటాహుటిన మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని మాడ్గులపల్లి ఎస్ఐ కైగురి నరేష్ తెలిపారు. మృతునికి ముగ్గురు కూతుర్లు ఉన్నారు. కూతరు దోనేటి మణేమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా బూర నర్సయ్య జన్మదిన వేడుకలు

చిట్యాల, మార్చి 2 ప్రభాతవార్త

భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు, బిజెపి రాష్ట్ర నాయకులు బూర నర్సయ్యగౌడ్ జన్మదిన సందర్భంగా గురువారం పట్టణంలోని కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారికి బూర నర్సయ్యగౌడ్ పేరున అర్చన కార్యక్రమాన్ని బిజెపి పట్టణ అధ్యక్షుడు కూరెళ్ల శ్రీను అధ్యక్షతన నిర్వహించారు. బిజెపి రాష్రకట నాయకులు శేపూరి రవీందర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బూర నర్సయ్యగౌడ్ ప్రపంచంలోనే ఒక మంచి డాక్టర్ అని, పార్లమెంట్ సభ్యులుగా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. మాజీ ఎంపి నర్సయ్యగౌడ్ నిండు నూరేళ్లు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని, రాజకీయాల్లో మరెన్నో ఉన్నత పదవులు పొంది వైద్యునిగా, రాజకీయ నేతగా పేద ప్రజలకు సేవలందించాలని అందుకు సకల దేవతల ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. అనంతరం పేద ప్రజలకు పులిహోర పంపిణీ చేశారు. బూర నర్సయ్యగౌడ్ జన్మదినం సందర్భంగా హైద్రాబాద్‌లో జరిగిన రక్తదాన శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, జిల్లా కార్యవర్గ సభ్యులు కోళ్ల స్వామి, పల్లపు బుద్దుడు, పల్లె వెంకన్న, మాస శ్రీనివాస్, జిట్టా కృష్ణ, కన్నెబోయిన మహాలింగం, గుండాల నరేష్, ఇమ్మడి విజయ్, కొండ నరేష్, కుక్కల నాగరాజు, రావుల వెంకన్న, నోముల లింగస్వామి, అభినవ్, పొట్లపల్లి నర్సింహగౌడ్, పాకాల దినేష్‌లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య సేవలు



చిట్యాల రూరల్, మార్చి 2 ప్రభాతవార్త

చిట్యాల మండలంలోని పేరేపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో దివీస్ లేబోరేటరీస్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం సర్పంచ్ అంతటి వెంకటేష్‌గౌడ్ ప్రారంభించారు. వైద్యులు 132 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన విద్యార్థులకు ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. దివీస్ యాజమాన్యం వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సులోచన,

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

హాలియా, ప్రభాతవార్త. మార్చి 2:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అనుముల మండల ఎంపీపీ సుమతిపురుషోత్తం అన్నారు. గురువారం మదారిగూడెం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ధనిక కులమతాల తేడా లేకుండా అవసరం ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం రాష్ట్రానికే కాదు భారతదేశానికి గొప్ప నిదర్శనమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన రాష్ట్ర అభివృద్ధి , ప్రజల సంక్షేమం కొరకే ఇలాంటి మహోన్నత కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో గోళ్ల లక్ష్మి, మెడికల్ ఆఫీసర్ రామకృష్ణ, మండల కోఆప్షన్ షేక్ మున్నా, సాధననర్సింహారెడ్డి, రిక్కల కొండారెడ్డి, అవుల సైదులుయాదవ్, రావులపాటి వెంకయ్య, అప్జల్, రిక్కల ప్రసాద్‌రెడ్డి, సూపర్‌వైజర్లు వెంకటేశ్వర్లు, బొద్దుపల్లి సైదులు, డీఈవో సరోజ, ఫీల్డ్ ఆఫీసర్ కాకునూరి



సైదులు, ఏఎన్ఎంలు జ్యోతి, వార్డు మెంబర్లు, ఆశా వర్కర్లు, సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సెమిఫైనల్ మ్యాచ్‌కి హాజరైన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

హాలియా, ప్రభాతవార్త. మార్చి 2:



ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అశీస్సులతో సీకే యూత్ అధ్యక్షుడు బండి రమేష్ అధ్వర్యంలో గత 14 రోజులుగా హాలియాలోని మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌లో గురువారం నిర్వహించిన సెమిఫైనల్ మ్యాచ్‌కు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్‌యాదవ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా సెమిఫైనల్ మ్యాచ్ కామారెడ్డిగూడెం, ఎన్‌సీసీ 11 టీంకి టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించి బెస్ట్ బ్యాట్స్‌మెన్ ప్రత్యేక బహుమతిని అందజేశారు. అనంతరం సీకే యూత్ సభ్యులు రంజిత్‌యాదవ్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకట్‌రెడ్డి, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్యయాదవ్, నాయకులు సంకిరెడ్డి సంజీవరెడ్డి, నెమలి కృష్ణారెడ్డి, హాలియా డెంటల్ డాక్టర్ జలపాటి రాఘవేంద్ర, కుంటిగొర్ల రాజశేఖర్, సీకే యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవన నిర్మాణ నూతన కమిటీ ఎన్నిక

హాలియా, ప్రభాతవార్త. మార్చి 2:

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన నిర్మాణ నూతన కమిటీని హాలియాలో నాగార్జునసాగర్ నియోజకవర్గ అన్ని మండలాల దళిత సంఘ ముఖ్య నాయకుల సమావేశంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా కమిటీ అధ్యక్షులుగా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ప్రధాన కార్యదర్శిగా మర్ల జంగయ్య, కోశాధికారిగా బందిలి పెదసైదులుమాదిగలను ఏకగ్రీవంగా ఎనున్నకున్నారు. కార్యకమంలో అనుముల మండల ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం, మాజీ మార్కెట్ చైర్మన్ కామెర్ల జానయ్య, దళిత సంఘం నాయకులు ఎన్నమల్ల సత్యం, మద్దిమడుగు కిషోర్, యడవల్లి సోమశేఖర్, తక్కెళ్లపల్లి సైదులు, నామలింగయ్య, బూడిద విజయ్, గార్లపాటి ప్రసాద్, పల్లే రవి, నకిరేకంటి సైదులు, పోలే రామచంద్ర, కలకొండ వెంకటేశ్వర్లు, మడుపు వెంకటేశ్వర్లు, భైరం కృష్ణ, మోటమర్రి వెంకటేశం, బొంగరాల ఏసురాజు, మోటమర్రి సురేందర్, మాతంగి కాశయ్య, మడుపు శ్రీను, చిన్న, రాము, సైదులు,



లింగయ్య, రవిశంకర్, శ్రీను, చిన్న శేఖర్, వెంకటయ్య, సైదులు, రంజిత, వెంకటేశ్వర్లు, మారయ్య, తిరుమల్, ముత్యాలు, లక్ష్మయ్య, విజయ్, సైదులు, జానయ్య, రవి, అంజి, రామయ్య, సైదీష్, యాదయ్య, నాగరాజు, కొండలు, నాగలక్ష్మయ్య, కళ్యాణ్, చందు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహమూద్ అలీ జన్మదిన వేడుకలు

హాలియా, ప్రభాతవార్త. మార్చి 2:



తెలంగాణ హోంశాఖ మంత్రి మహమూద్ అలీ జన్మదిన వేడుకలను హాలియా మున్సిపాలిటీలో మైనార్టీ నాయకులు అబ్దుల్ హలీం అధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్‌యాదవ్ కేక్‌ను కట్‌చేశారు. కార్యక్రమంలో తిరుమలగిరి మండల వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, చింతపల్లి సర్పంచ్ సంజీవరెడ్డి, జిల్లా కౌన్సిలర్ల ఫోరం అధ్యక్షులు వర్ర వెంకట్‌రెడ్డి, గుంటుక మధుసూదన్‌రెడ్డి, రాజశేఖర్, ముస్లీం మైనార్టీ మండల అధ్యక్షులు షేక్ గౌస్, ఆర్‌టీవో జాకీర్, మైనార్టీ నాయకులు జలీల్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఐకేపీ వివోఏ ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలి

హాలియా, ప్రభాతవార్త. మార్చి 2:

తెలంగాణ ఐకేపీ వివోఏ ఉద్యోగులకు కనీస వేతనం 26వేల రూపాయలను అమలు చేయాలని అనుముల మండలం వివోఏల సంఘం అధ్యక్షులు బర్పటి సురేష్ కోరారు. గురువారం అనుముల మండలం ఎంపీడీవోకు వివోఏల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 3900 చాలీ చాలని జీతాలతో ఎలా జీవించాలన్నారు. మండల స్థాయిలో అధికారులు చిన్న చిన్న కారణాలనుచెప్పి ఉద్యోగులను తొలగిస్తున్నారని, వారిని విధులకు రానివ్వకుండా నెలల తరబడ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. మండల స్థాయిలో తొలగించిన వీవోఏలను విధుల్లోకి తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో



సంఘం నాయకులు ఎమ్.సైదులు, ఎమ్.మైసమ్మ, సుని,త సోమమ్మ, విమలమ్మ, పాపయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి విజయోత్సవం

నేరేడుచర్లటౌన్ మార్చి 2 ప్రభాతవార్త



త్రిపుర, మేఘాలయలో బిజెపి విజయం సాధించడం నేరేడుచర్లలో గురువారం సాయంత్రం బిజెపి ఆధ్వర్యంలో విజయోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద బాణసంచా కాల్చి విజయోత్సవ ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొణతం లచ్చిరెడ్డి, బాల వెంకటేశ్వర్లు, కొత్తూరు వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి కొణతం నాగిరెడ్డి, బిజెపి నాయకులు ఉరిమళ్ల రామ్మూర్తి, తాళ్లూరి రమేష్, విజయరెడ్డి, ఉప్పల్లి ప్రవీణ్, వీరబాబు, సతీష్, పవన్, ఉపేందర్‌రెడ్డి, రాంరెడ్డి, చంచల కిరణ్, బాలెన వెంకటకృష్ణ, నరేందర్‌రెడ్డి, తాటికొండ పరమేశ్వర్‌రెడ్డి, కొదమగుండ్ల మట్టయ్య, ఎడవెల్లి సైదిరెడ్డి, వెన్నం సురేష్, కాల్వ సైదులు, కడియం సతీష్, దేవిరెడ్డి నాగిరెడ్డి, క్రాంతి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాలకు కేరాఫ్ బిజెపి పార్టీ

## - ఎంపి బడుగుల లింగయ్యయాదవ్

గరిడేపల్లి మార్చి 2 ప్రభాతవార్త

అబద్దాలకు కేరాఫ్ బిజెపి పార్టీ అని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్ యాదవ్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధర పెంపుకు నిరసనగా గురువారం గరిడేపల్లిలో నిర్వహించిన ఖాళీ గ్యాస్ సిలి ండర్ల ర్యాలీ, కట్టెలపై వంటా వార్పు కార్యక్రమంలో మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న బిజెపి నాయకులకు నిజంగా సిగ్గు ఉంటే పెంచిన గ్యాస్ సిలిండర్ల ధరలను తగ్గించే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. ప్రధానమంత్రి మోదీపేరు వింటే మహిళ లోకం మండిపడుతునా న్నరని అన్నారు. ఉన్న ఇద్దరు, ముగ్గురు ఎంపిలను చూసి నోటికి ఏదివస్తే అది మాట్లాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న హాత్‌కే హాత్ జోడోయాత్రను వారి పార్టీవారే నమ్మడంలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి దేశం మొత్తం జరగాలంటే బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ప్రధాని అయితే దేశం కూడా అభివృద్దిపథంలో నడుస్తుందనా న్నరు. ఈ కార్య క్రమంలో గరిడేపల్లి మండలపార్టీ అధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్, ఎంపిపి పెండెం సుజాత శ్రీనివాస్‌గౌడ్, జడ్పిటిసి పోరెడ్డి



శైల జ రవీందర్‌రెడ్డి, వైస్ ఎంపిపి గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ కడియం వె ంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి వక్కవంతుల పార్థసారథి, అనుబంధ సంఘాల అధ్యక్షులు గండె వినోద, మండవ నాగేశ్వరరావు, ఇషాక్, పోతురాజు చంద్రయ్య, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మహిళ నాయకులు, కా ర్యకర్తలు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని ధర్నా

**నాగారం 02 ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని నాగారం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డుపై కట్టెల పొయ్యితో నిరసన తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు మద్దతు పలుకుతూ ఇష్టారాజ్యంగా ధరలు పెంచుతూ సామాన్యులపై అధిక భారాన్ని మోపుతుందని అన్నారు. మోడీ ఎన్నికల సమయంలో ఇచ్చినా హామీ ప్రకారం నల్ల ధనాన్ని వెనక్కి తెచ్చి మాట నిలబెట్టుకోవాలని అన్నారు.పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించకుంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కూరం మణి వెంకన్న, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని అంబయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యారాల రాంరెడ్డి, బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు ఈదుల కిరణ్, దోమల బాలమల్లు, చిల్లర చంద్రమౌళి, కేశగాని అంజయ్య, ముకుందరెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే ధర్నాను జయప్రదం చేయాలి

**తిరుమలగిరి 02 ప్రభాతవార్త**



కేంద్రం పెంచిన గ్యాస్ ధరలను ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపాలిటీ కేంద్రంలో నేడు జరిగే ధర్నాను బిఆర్ఎస్ పార్టీ నాయకులు జయప్రదం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు తిరుమని యాదగిరి అన్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ ఆదేశాలతో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున పార్టీ నాయకులు, అనుబంధ సంఘాలు, మహిళలు తదితరులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## కుక్కలను పట్టించిన 45వ వార్డు కౌన్సిలర్

**సూర్యాపేట, మార్చి 2, ప్రభాతవార్త:**



పట్టణ కేంద్రంలోని 45వ వార్డు కౌన్సిలర్ గురువారం మున్సిపల్ సిబ్బందితో కుక్కల్ని పట్టించారు. అనంతరం వారు మాట్లాడుతూ కుక్కలు మనుషులను ప్రాణాలు తీస్తున్నాయని, కుక్కలతో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. చిన్నపిల్లలపై చందపుకు తింటున్న కుక్కలు, వాటిని మున్సిపాలిటీ సిబ్బందితో వాటికి ఇంజక్షన్లు వేయించి వాటిని పట్టించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 45వ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక కార్యకర్త జెల్ల పరమేష్ ఆర్థిక సాయం

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో ఇటీవల మృతిచెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మొర మల్లమ్మ కుటుంబానికి సామాజిక కార్యకర్త జెల్ల పరమేష్ గౌడ్ రూ.5వేలు నగదు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో జెల్ల పరమేష్ యువసేన సభ్యులు కనకయ్య, భాస్కర్, యాదగిరిరెడ్డి, నగేష్, ఉప్పలయ్య, మచ్చేందర్, కర్ణాకర్, మనోహర్, రఫీ, రాజు, సందీప్, అశోక్, వెంకటేష్, నాగరాజు, ప్రసాద్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు. జెల్ల పరమేష్‌కు బాధిత కుటుంబ సభ్యులు, గ్రామపెద్దలు, అన్ని పార్టీల నాయకులు, యువకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## పేద ప్రజలపై గ్యాస్ గుదిబండ

**తిరుమలగిరి 02 ప్రభాతవార్త**



బిజెపి ప్రభుత్వం పేదల పైన గ్యాస్ ధర పెంచి గుదిబండ మోపుతుందని మున్సిపల్ చైర్మన్ పోతరాజు రజిని రాజశేఖర్, ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలతలు అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారం లేక ముందు 450 నుండి 500 రూపాయలున్నా గ్యాస్ ధర 1155 రూపాయలకు చేరిందని చెప్పారు. త్రిపుర ఎన్నికలు పూర్తి కాగానే కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధర పెంచి సామాన్య ప్రజలపై ఆర్థికభారం మోపిందన్నారు. గ్యాస్ వాడే వారు కట్టెల పొయ్యి వాడుకునే విధంగా కేంద్రం ధరలు పెంచిందని చెప్పారు. సామాన్య ప్రజలపై భారం మోపుతున్న బిజెపిని ఎన్నికలలో ఓడించి ప్రజలు బిఆర్ఎస్‌కు అండగా ఉండాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని లేని యెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, వైస్ ఎంపిపి బొడ్డు సుజాత, కౌన్సిలర్ శాగంటి అనసూయ రాములు, శ్రీలత, ప్రియలత రాముగౌడ్, సరిత తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిభాలో అన్ని సమస్యలే


**తిరుమలగిరి 02 ప్రభాతవార్త**



తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని కస్తూరిభా గాంధీ పాఠశాలలో విద్యార్థినీలకు అన్ని సమస్యలే ఉన్నాయని వాటిని అధికారులు ప్రజాప్రతినిధులు పరిష్కరించాలని విద్యార్థులు కోరారు. గురువారం మున్సిపల్ చైర్మన్ పోతరాజు రజిని రాజశేఖర్, ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, మార్కెట్ చైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్‌లు ఆకస్మికంగా పరిశీలించారు. విద్యార్థినీలకు మాడిన అన్నం, నీళ్ల చారు కనిపించడంతో ఎంపిపి నిర్వాహకులను మందలించారు. మెను ప్రకారం మంచిగా భోజనం అందించాలని ఆదేశించారు. వండిన అన్నం కూరలను రుచి చూశారు. పాఠశాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విద్యార్థులు వినతిపత్రం అందజేశారు. పాఠశాల ఆవరణలో అపరిశుభ్రంగా ఉన్నట్లయితే వారిపై చర్యలు తీసుకుంటామని మళ్లీ వచ్చినప్పుడు విద్యార్థులతో ఏలాంటి సమస్యలు తలెత్తదని ఆదేశించారు. వారి వెంట కౌన్సిలర్ శ్రీలత,సరిత, ప్రియలత తదితరులు ఉన్నారు.

## పాఠశాలకు ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ బహూకరణ

**మోతె, మార్చి 2, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని రావికుంట తండా ప్రాథమిక పాఠశాలకు పూర్వ విద్యార్థి భుక్యా నరేందర్ వెన్నెల, తల్లిదండ్రులు విద్యార్థుల సౌకర్యార్థం తాగునీటి కోసం సుమారు 16 వేల రూపాయల విలువగల ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్‌లను పాఠశాల ప్రధానో పాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేందర్ మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలకు సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. సర్పంచ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం నరేందర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుబా మల్సూర్, ప్రధానోపాధ్యాయులు ఎన్‌టి వెంకన్న, కార్యదర్శి డి.నరేష్, ఉపాధ్యాయులు రవీందర్, నరేందర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘ సొసైటీ ఎన్నిక

**తిరుమలగిరి 02 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలంలోని గుండెపురి గ్రామ గౌడ సంఘం సొసైటీ అధ్యక్ష కార్యదర్శి పాలక మండలిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పాలకుర్తి వీరయ్య,ప్రధాన కార్యదర్శిగా మెంచు అశోక్, ఉపాధ్యక్షునిగా పులిపంపుల భద్రయ్య, కార్యవర్గ సభ్యులుగా మద్దెల సోమయ్య, కాశగాని వెంకన్న, రెడ్డిమల్ల సైదులు,పాలకుర్తి వెంకన్న, వెంకటయ్య, సిరగాని వీరయ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సామాజికవర్గ సభ్యులు పాలకుర్తి వెంకన్న, మామిడి యాదగిరి, పాలకుర్తి లక్ష్మీనారాయణ, సైదులు, సోమయ్య, ఉపేందర్, శ్రీను, గురుమూర్తి, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్టడీ మెటీరియల్ అందజేత

**తిరుమలగిరి 02 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలతో పాటు మున్సిపాలిటీ కేంద్రంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న వారికి గురువారం కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా కస్తూరి ఫౌండేషన్ చైర్మెన్ శ్రీచరన్ మట్లాడుతూ తాటిపాముల, తొండ, జలాల్‌పురం, వెలిశాల, గుండెపురి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిభా గాంధీ పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెంచడానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మహేష్, నవీన్‌రెడ్డి, విప్లవ్‌కుమార్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల పాలిట గుదిబండగా మారిన గ్యాస్ బండ

### ప్రజల పాలిట శాపమైన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం

**సూర్యాపేట, మార్చి 2, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ స్వర్ణ యుగాన్ని సృష్టిస్తుంటే కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం దరల కుపంటిని పేదల నెత్తిన పెడుతూ సామాన్య మధ్యతరగతి ప్రజలు బతకకుండా చేస్తుందని 45వ వార్డు కౌన్సిలర్ గండూరి కృపాకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పిలుపుమేరకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరను వ్యతిరేకిస్తూ 200 మంది మహిళలతో కలిసి పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న ధరలతో ప్రజలు అల్లాడిపోతున్న బీజేపీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందన్నారు. గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలను నియంత్రించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసేందుకు వెనుకాడ బొమ్మని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్, జులకంటి నాగరాజు, బద్దం మధుకర్‌రెడ్డి, నామ వేణు, బ్యూటీ పార్లర్ అసోసియేషన్ సెక్రటరీ గూడూరు రోజా, మహిళలు ఉప్పల మంజుల తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ ధరల పెరుగుదలపై భగ్గుమన్న బిఆర్ఎస్ పార్టీ

## -పెంచిన ధరలు తగ్గించాలని తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

**వేములపల్లి, మార్చి 2 ప్రభాతవార్త:**

దేశంలో వివిధ రాష్ట్రాలలో జరుగుతున్న ఎన్నికలు అయిపోయిన తక్షణమే వంటగ్యాస్ సిలిండర్ ధరలు భారీగా పెంచి సామాన్య ప్రజలపై భారం మోపడం కేంద్రంలో ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగిస్తున్న బిజెపి పార్టీకి అలవాటు అయ్యిందని వేములపల్లి మండల భారతీయ రాష్ట్ర సమితి అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి అన్నారు. కే ంద్ర ప్రభుత్వం మరోసారి సిలిండర్ ధరలను పెంచి పేదల నడ్డి విరుస్తోందని, బిజెపి వైఖరిని ఎండగట్టి పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ పిలుపు మేరకు, మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ఆదేశాల మేరకు గురువారం బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట పార్టీ శ్రేణులతో కలిసి భారీ ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దార్ వెంకటేశంకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకేసారి వంటగ్యాస్ సిలిండర్‌పై రూ.50 కమర్షియల్ సిలిండర్‌పై రూ .350లను పెంచడంతో పేదలపై పెనుభారం పడిందన్నారు. బిజెపి సర్కార్‌కు ఎన్నికల వేళ సామాన్య ప్రజలు గుర్తుకు వస్తారని, ఎన్నికలు ముగియడంతోనే కార్పోరేట్ సంస్థలు గుర్తుకు రావటం అలవాటుగా మారిపోయిందన్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిశాయో లేదో గ్యాస్ సిలిండర్ ధరలను అమాంతం పెంచారని మోడీ మిత్రుడు గౌతమ్ అదానీ నష్టపోయిన కోట్లాది డాలర్ల అవినీతి సొమ్మును సామాన్య ప్రజల నుంచి రాబట్టేందుకు సిలిండర్ ధరలు పెంచి సామాన్య, పేద ప్రజలను దోచి, వారి రక్తం పిండి, ధనికులకు పెట్టే గజ దొంగలు కేంద్రంలోని బిజెపి నేతలు మారిపోయారని విమర్శించారు. నిన్నట దాకా 1700 రూపాయలున్న కమర్షియల్ సిలిండర్ ధర ఇవాల్టి నుంచి 2100ను దాటిందన్నారు. గతంలో సిలిండర్ ధర పెరిగితే సబ్సిడి కూడా పెరిగేదని, బిజెపి పాలనలో ఇప్పుడు సబ్సిడి కూడా పెరిగేదని, బిజెపి పాలనలో ఇప్పుడు సబ్సిడి కూడా ఎత్తి వేయడంతో ప్రజల జేబులకు భారీగా చిల్లు పడుతుందన్నారు. రోజురోజుకు పెంచుతున్న సిలిండర్



ధరలతో ప్రజలపై ఆర్థిక భారం పడుతుందన్నారు. 2014లో రూ.410లు ఉన్నటువంటి గ్యాస్ సిలిండర్ ధర మోడీ హాయంలో రూ.1155కు పెరగడంతో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం తేటతెల్లమవుతుందన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు చిర్ర మల్లయ్యయాదవ్, దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి, అంకిపాక రాజు, అనిరెడ్డి నాగలక్ష్మి, శ్రీనివాస్‌రెడ్డి, రావులపెంట ఎంపిటిసి నంద్యాల శ్రీరాంరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఇరుగు వెంకటయ్య, కట్టా మల్లేష్‌గౌడ్, గోపాల్‌రావు, అమిరెడ్డి శేఖర్‌రెడ్డి, పేరాల కృపాకర్‌రావు, పుట్టల భాస్కర్, దైదా జాన్సన్, ఉగ్గే మునీశ్వర్‌రావు, చెర్కుపల్లి సుమన్, గంట సైదులు, మేక దేవరాజు, యాదగిరి వెంకన్న, సైదులు, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరికలు

**చిట్యాల రూరల్, మార్చి 2 ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై యువత పార్టీలో చేరుతున్నట్లు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీకి చెందిన యువకులు గురువారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చెరుకు మధుసూదన్‌గౌడ్ ఆధ్వర్యంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమ క్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ యువజన అధ్యక్షుడు నమ్ముల అనిల్‌గౌడ్, యువజన నాయకులు నమ్ముల క్రాంతి, బుస్సు మురళీధర్, పైళ్ల సతీష్, బొడిగె శివశంకర్, పంతంగి ప్రణయ్‌గౌడ్, జవాజి మధు, బుస్సు రాజేష్, అచ్చిన నరేష్, నమ్ముల సునీల్, కోయగూర మహేష్, పైళ్ల సతీష్, బొడిగె అఖిల్‌గౌడ్, బూస మణికంఠ, పంతంగి పవన్‌గౌడ్, జిల్లా సాగర్, చెరుకు సాయికుమార్, పంతంగి వసంత్, రత్నం ఉదయ్ తేజలకు ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కష్టపడి పనిచేసిన వారందరికీ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి తాను అండగా ఉంటానన్నారు. క్షేత్ర స్థాయి నుండి పార్టీని మరింత కార్యక్రమంలో ఎంపిపి కొలను సునీత వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, సర్పంచ్‌లు రత్నం పుష్పమ్మ నర్సింహ, ఈసం బాబు, ఎంపిటిసిలు దుబ్బ పద్మకుమారస్వామి, దేవరపల్లి సత్తిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు షేక్ మోసీన్, ఎంపీడీవో లాజర్, ఎంఈవో కూకుట్ల నర్సింహ, ఎస్ఎంసి చైర్మన్ బస్సు మధుసూదన్, బత్తుల నర్సింహగౌడ్, మాజీ సింగిల్‌విండో చైర్మన్ రాచకొండ కృష్ణయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల అయిలయ్యయాదవ్, గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు మారగోని శివశంకర్‌గౌడ్, షేక్ మోసీన్, రాచకొండ కిష్టయ్య, మాజీ సర్పంచ్ కొలను సతీష్‌గౌడ్, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు డబుల్‌బెడ్ రూం అర్హుల డ్రా

## జిల్లాకేంద్రంలో మధ్యాహ్నం 3 గంటలకు

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ**

నల్లగొండ కేంద్రంలోని డబుల్ బెడ్ రూం ఇండ్ల కొరకు వచ్చిన 13,230 దరకాస్తులను వివిధ మండలాల్లో పనిచేసే పంచాయతీరాజ్, రెవెన్యూ సిబ్బంది తో రికార్డ్ స్థాయిలో 5 రోజులలో ఎంక్వైరీనీ పూర్తి చేయించి, 4,692 మంది నీ ప్రాథమికంగా అర్హులుగా నిర్ధారించారు జిల్లా అధికారులు. ఈ జాబితాలో అర్హులుగా తేలిన 4692 మంది వివరాలను 2 రోజుల క్రితం హైదబాద్‌లోని మీసేవ కేంద్రములను నిర్వహించే తెలంగాణ టెక్నాలజీసర్వీస్ వారికి పంపించగా వారు దరఖాస్తుదారుల ఆధార్‌నంబర్, ఫుడ్ సెక్యూరిటీకార్డ్ వివరాల ఆధారంగా వివిధ ప్రభుత్వ శాఖల వెబ్‌సైట్‌లలోని వివరాలతో ప్రత్యేక ప్రోగ్రాం ద్వారా విచారించారు.గతంలో ఇందిరమ్మ పొందినవారిని, ప్రభుత్వ ఉద్యోగులనీ, కాంట్రాక్టర్లుగా ఉన్నవారిని గుర్తించి 487 మందిని తొలిగించి, 4205 మందికి క్లియరెన్స్ ఇచ్చారు. దీంతో వాటిని వార్డ్ ల వారీగా ఈ రోజు ఆయ వార్డ్ కేంద్రాల వద్ద ప్రదర్శించారు. కాగా వీరిలో ఎంక్వైరీ అధికారులు, ప్రబుత్వ వెబ్సైట్ గుర్తించని కొంత మంది అనర్హులు ఉండే అవకాశం కలదు. అలాంటి వారు కనుక ఉంటే, అభ్యంతరాలు తెలియజేస్తే వారిని, విచారించి తొలగించటం జరుగుతుందని జిల్లా అధికారులు చెబుతున్నారు. ఈజాబితాలోని వారిని వార్డ్‌వారీగా నేడు 3గంటలకు,వార్డ్‌కు సమీపంలో నీ 12 ఫంక్షన్‌హాల్‌లలో డ్రా తీసి వార్డ్‌కు 11మంది చొప్పున దరకాస్తు దారుల సమక్షంలో నే ఎంపిక చేయటం జరుగుతుందని, డ్రా తీసే పక్రియను వీడియో గ్రఫీ చేయిస్తారని, పూర్తి పారదర్శతతో డ్రా తీస్తారని అధికారులు వివరించారు. డ్రాలో ఎంపిక అయిన వారి అర్హతను మరొకసారి, తహశీల్దార్‌ల అధ్వర్యంలో క్షుణ్ణంగా విచారించి, 100 శాతం అర్హులు అని తెలిన తరువాతే,వారికి పట్టా తరువాత అందజేయబడుతుందని,అనర్హులు అని తేలితే, వారిని తొలగించి,వారిస్థానంలో పూర్తి అంగవైల్యంగల వారినీ గుర్తించి వారికి డబుల్ బెడ్ రూం అందజేయపడుతుందని తెలిపారు. ఎలాంటి రాజకీయ వత్తిడి, పైరవీ లు లేవని, నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శక పక్రియలో, అత్యంత పకడ్బంధీగా డబుల్‌బెడ్ రూం ఇండ్ల ప్రక్రియను నిర్వహించడం జరుగుతుందని అధికారులు వివరించారు. 1,2,18,19 వార్డులవారికి అమృతగార్డెన్‌లో, 3,4,5వార్డుల వారికి ఏచూరి గార్డెన్‌లో, 20,21,22,43 వార్డుల వారికి ఎస్.ఆర్.గార్డెన్స్ లో, 6,23,24,44 వార్డుల వారికి అశోక్‌గార్డెన్‌లో, 7,8,9,10 వార్డుల వారికి జిఎం గార్డెన్స్‌లో, 11,12,25,26 వార్డుల వారికి సఫూరా గార్డెన్‌లో, 31,32,33,34 వార్డుల వారికి బందారు గార్డెన్‌లో, 13,14,15,16,17 వార్డుల వారికి శుభం కన్వెన్షన్‌హాల్‌లో, 35,36,37 వార్డుల వారికి చిన్నవెంకట్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో, 38,39,40,48 వార్డుల వారికి పోలీస్ ఆడిటోరియంలో, 41,42,45,46,47వార్డుల వారికి టిఎన్‌జిఓ భవనంలో డ్రా తీయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఆయా కేంద్రాల్లో కేటాయించబడిన తహశీల్దార్లు, రెవెన్యూ,పంచాయతీ సిబ్బంది ఉంటారన్నారు.

# భారతీయ జనతా పార్టీ అత్యధిక మెజారిటి సాధించిన సందర్భంగా బైక్ ర్యాలీ



**నకిరేకల్, మార్చి 2, ప్రభాతవార్త:**

భారతీయ జనతా పార్టీ మండల మరియు పట్టణ ముఖ్య కార్యకర్తల ఆధ్వర్యంలో నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో ఈశాన్య రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ అత్యధిక మెజారీటి సాధించిన సందర్భంగా బైక్‌ర్యాలీ నిర్వహించి టపాకాయలు కాల్చి, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. మాజీ భువనగిరి ఎంపి బూర నర్సయ్య గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు జరుపుకొని కేక్‌కట్ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించి అధికారంలోకి రావాలని ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల అధ్యక్షులు యానాల శ్రీనివాస్‌రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గుడుగుంట్ల సాయన్న, జిల్లా నాయకులు గార్రె మురళీమోహన్, రవిశంకర్, చేవగోని నాగయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కొండేటి శ్రీను, పాలడుగు నగేష్, మండల ఉప అధ్యక్షులు చనగాని రాములు, ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు చెనగోని జాని, ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు బండమీద శ్రీకాంత్, నదికుడి నవీన్, బిజెపి సీనియర్ నాయకులు షమల లింగారెడ్డి, కిసాన్ మోర్చా వంగాల సత్యనారాయణరెడ్డి, కేతేపల్లి కిసాన్ మోర్చ గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, చనగాని సైదులు, కారింగు శ్రీను మరియు పాల్గొన్నారు.

వార్త
విలేకరులు
కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
నల్గొండ జిల్లా :
నల్గొండ, నల్గొండ రూరల్, నల్గొండ క్రైం, మునుగోడు,
మునుగోడు రూరల్. సూర్యాపేట, సూర్యాపేట టౌన్
04-03-2023 తేదీ సాయంత్రం 4.00 గం॥లకు
నల్గొండ యూనిట్ కార్యాలయంలో
ఇంటర్వూ నిర్వహించ బడును
ఆసక్తి కలవారు సర్టిఫికెట్స్‌తో హాజరు కాగలరు
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364